www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

గురువారం 11 డిసెంబర్ 2025


సంగారెడ్డి సంచిక : 74 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-


## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. దీనికితోడు, భారత బియ్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సుంకాలు విధించవచ్చనే వార్తలు సెంటిమెంట్‌ను మరింత బలహీనపరి చాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 436.41 పాయింట్లు నష్టపోయి 84,666.28 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 120.90 పాయింట్లు క్షీణించి 25,839.65 వద్ద ముగిసింది. ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి హెవీవెయిట్ షేర్లు 4.6 శాతం వరకు నష్టపోయాయి.

# మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

- రాహుల్‌పై అమిత్ షా తీవ్ర ఆగ్రహం
- లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం
- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ
- గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా





## ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు

- దేవుళ్ళ మీద ఒట్టేసి మరీ సీఎం రేవంత్ మోసం చేశాడు
- రూ. 2 లక్షల రుణ మాఫీ కావాలంటే రూ. 50 వేల కోట్లు కావాల్సి ఉంటుంది
- రూ. 12 వేల కోట్లతో కేవలం 25 శాతం మందికి మాత్రమే రుణ మాఫీ చేశారు.



సిరిసిల్ల

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని.. అందుకోసం అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? అని వారు ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బుధవారం సిరిసిల్లలో కేటీఆర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేవుళ్ళ మీద ఒట్టేసి మరీ సీఎం - మిగతా3లో




## రైలు టికెట్ ధరలు మనదగ్గరే తక్కువ

- “పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి
- అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి ఐదు నుంచి పది శాతం మాత్రమే
- గతేడాది దాదాపు రూ. 60వేల కోట్లు రాయితీల కోసం అందించాం.
- రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

## స్టార్టప్‌లకు కేంద్రంగా హైదరాబాద్

- ఉత్తుత్తి మాటలు చెప్పను..
- చీడ పడితే ఏ మందు కొట్టాలో తెలుసు
- “ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చా
- ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి
- నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది
- సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు
- ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు





హైదరాబాద్

గుండెల నిండా అభిమానం నింపుకొని ఓయూకు వచ్చానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఓయూ అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు ప్రకటించారు. “ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చా. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా - మిగతా3లో



## పూర్తి డేటాతో రండి'.. ఇండిగో సీఈవోకు డీజీసీఏ ఆదేశం

ఇండిగో వ్యవహారంపై దర్యాప్తు కోసం డీజీసీఏ ఇప్పటికే నలుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు కమిటీ నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ ఇప్పటికే వెల్లడి ఇటీవలి అంతరాయాలకు సంబంధించిన సమగ్ర డేటా, అప్‌డేట్‌లు, పూర్తి నివేదికతో రావాలి”

## నెలాఖరులోగా కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల భర్తీ





హైదరాబాద్

నెలాఖరులోగా కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులు భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని చెప్పారు. ఈ సమ్మిట్‌పై భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. సమ్మిట్‌లో ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయని తెలిపారు. కంపెనీల ప్రొఫైల్ చూడకుండా ఒప్పందాలు జరగవన్నారు. ఫ్యూచర్ సిటీ.. ప్రపంచస్థాయి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని చెప్పారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలన.. మా రెండేళ్ల పాలనపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# 890 గ్రామాల్లో ఏకగ్రీవం

- బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నాం
- పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుంది
- తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి
- ఇప్పటి వరకు తనిఖీల్లో రూ. 8.2 కోట్లు సీజ్ చేశాం
- సీఎం రేవంత్‌పై ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన ఫిర్యాదును పరిశీలిస్తున్నాం: ఎస్ఈసీ రాణి కుమిదిని



హైదరాబాద్

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని తెలిపారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ.. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ. 8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో - మిగతా3లో




## భారతీయుల ఆహారంలో పెద్ద లోపం ఇదే!

- తాజా అధ్యయనంలో వెల్లడి
- భారతీయుల ప్రోటీన్‌లో దాదాపు సగం బియ్యం, గోధుమల నుంచే
- ఇది నాణ్యత లేని ప్రోటీన్ అని అధ్యయనంలో వెల్లడి
- కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాల వాడకం చాలా తక్కువ
- నూనె, ఉప్పు, చక్కెర వినియోగం ప్రమాదకర స్థాయిలో పెరుగుదల
- పదేళ్లలో 40 శాతం తగ్గిన చిరుధాన్యాల వాడకం

# మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని




నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.

లోక్‌సభలో ఎస్ఐఆర్‌పై చర్చకు అమిత్ షా భయపడుతున్నారు. మొదటిసారి ఈసీకి పూర్తి ఇమ్యూనిటీ ఇచ్చారు. హర్యానాలో 19 లక్షల నకిలీ టోర్లు ఉన్నారు. ఓట్ల చోరీ వ్యవహారంలో నా ఆరోపణలకు జవాబివ్వగలారా? చర్చకు సిద్ధమా? అని రాహుల్ అన్నారు. దీనికి అమిత్ షా స్పందిస్తూ..

నేను ఎప్పుడు మాట్లాడాలో.. ఎలా మాట్లాడాలో ఎవరూ నిర్ణయించలేరు. వాళ్లకు(రాహుల్‌ను ఉద్దేశించి..) కాస్త సహనం ఉండాలి. అన్ని ప్రశ్నలకు జవాబిస్తా. ధైర్యంగా ఉండాలి. రాహుల్ గాంధీ ఓట్ చోరీ పేరిట హైడ్రోజన్ బాంబు వేశారు. హర్యానాలో నకిలీ ఓటర్లు ఉన్నారని అంటున్నారు. కానీ, అక్కడ ఎలాంటి నకిలీ ఓటర్లు లేరు.

నెహ్రూ హయాంలోనే ఓట్ చోరీ జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు మెజారిటీ వచ్చినా.. నెహ్రూనే ప్రధాని అయ్యారు. ప్రధాని విషయంలో నెహ్రూ ఓట్ చోరీకి పాల్పడ్డారు. అలహాబాద్‌లో ఇందిరా గాంధీ ఓట్ చోరీకి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సోనియా గాంధీ భారత పౌరురాలు కాకముందే ఓటేసి ఓట్ చోరీ చేశారు. విపక్షంలో ఉన్నప్పుడు ఏనాడూ మేం ఈసీని తప్పుబట్టలేదు" అని అమిత్ షా అన్నారు.

ఈ క్రమంలో నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ ఎంపీలపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధమైన సంస్థ. సీఈసీని ఎన్నుకునే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా ఉంటారు. ఓటర్ల సవరణ బాధ్యత ఎన్నికల సంఘానిదే. ఎస్ఐఆర్ ప్రక్రియ తాము మొదలు పెట్టిందేం కాదని.. ఏనాటి నుంచో కొనసాగుతోందని.. అలాంటప్పుడు దీనిపై చర్చే అనవసరం అని అన్నారాయన. చివర్లో.. భారత్‌లోని విదేశీ ఓటర్లను ఏరిపారేయాల్సిన అవసరం ఉందని షా వ్యాఖ్యానించారు.

# ఇక రైల్వే వంతు!

విమానయాన రంగంలో ఇటీవల చోటుచేసుకున్న సంక్షోభం ఎంతటి గందరగోళానికి, నష్టానికి దారి తీసిందో తెలిసిందే. పైలట్ల విషయంలో రెస్ట్ రూల్స్ అమల్లోకి రావడం.. దాంతో కొరత తలెత్తి విమాన సర్వీసులు ఆగిపోవడం(కృత్రిమ కొరత సృష్టించారనే ఆరోపణలున్నాయ్).. చివరకు తాత్కాలికంగా ఆ రూల్స్‌ను కేంద్రం వెనక్కి తీసుకోవడం.. చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఇప్పుడు ఆ ఫోకస్ భారతీయ రైల్వే వైపు మళ్లే అవకాశం కనిపిస్తోంది.

దేశవ్యాప్తంగా రైళ్లను నడిపే లోకో పైలట్లు తమకూ విశ్రాంతి అవసరమనే గళం వినిపించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో కోట్లాది ప్రయాణికుల భద్రతను ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. "రైల్వేలో ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వస్తోంది. కానీ, మేం తీసుకునేది అతికొద్ది విశ్రాంతి. చేసేది 14 నుంచి 23 గంటలపాటు నిరంతరంగా పని. ఇలాంటి దీర్ఘకాలిక డ్యూటీలు అలసటను పెంచి, ఏకాగ్రతను తగ్గిస్తాయి. ఫలితంగా.. లక్షల మంది మంది ప్రయాణికుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అందుకే ఎఫ్ఆర్ఎంఎస్ ఆధారంగా డ్యూటీ అవర్స్ పరిమితులు అమలు చేయాలి" అని లోకోపైలట్లు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం రైల్వేలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా, రైళ్లను నడిపే పైలట్లపై ఒత్తిడి తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోంది. యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో కఠిన డ్యూటీ అవర్స్‌పై పరిమితులు ఉన్నాయి. భారతదేశంలో మాత్రం రైల్వేలో అలాంటివేం లేకపోవడంతో వాళ్ల ఆందోళనను తీవ్ర తరం చేస్తోంది. ఒకవైపు భారతీయ రైల్వేస్ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండగా.. మరోవైపు లోకో పైలట్లకు సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల మానవ తప్పిదాలు జరిగే అవకాశం లేకపోలేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**డిమాండ్లు:**

భద్రతాపరమైన నియమాలు.. లోకో పైలట్లకు అలసటను తగ్గించే విధానాలు, నియమాలు అమలు చేయాలి.

రోస్టర్.. షిఫ్ట్‌లను శాస్త్రీయంగా, సమయపూర్వకంగా కేటాయించాలి.

వారంతాపు విశ్రాంతి.. వారానికి కనీసం ఒక విశ్రాంతి రోజు తప్పనిసరిగా ఇవ్వాలి.



**పోలిక సబబేనా?..**

విమానయానం.. రైల్వే.. ఈ రెండు రంగాల్లో పైలట్లు, లోకో పైలట్ల అలసట, దీర్ఘకాలిక డ్యూటీలు, విశ్రాంతి లేకపోవడం వల్ల ప్రయాణికుల విషయంలో భద్రతా సమస్యలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. మొదటి నుంచి పైలట్ల విశ్రాంతి నియమాలను పాటించకపోవడం వల్ల విమానయాన రంగంలో పెద్ద సంక్షోభం ఏర్పడింది. కానీ, ఇదే సమస్య రైల్వేలోనూ ఎన్నో ఏండ్ల నుంచి కొనసాగుతోందని ఏఐఎల్ఆర్ఎస్ఏ చెబుతోంది.

ప్రభుత్వ రంగ ఉద్యోగుల ఆందోళనలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటారు. అదే ప్రైవేట్ కార్పొరేషన్లు (ఇండిగో వంటి సంస్థలు) భద్రతా నియమాలను పాటించకపోతే.. ప్రభుత్వం వారికి తలొగ్గుతుంది అని కొందరు లోకో పైలట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దశాబ్దాలుగా..**

రోజుకు 6 గంటల డ్యూటీ పరిమితి. ప్రతి డ్యూటీ తర్వాత 16 గంటల విశ్రాంతి. వారానికి ఒక కంపల్సరీ రెస్ట్.. డిమాండ్‌లను 1970 నుంచే ఏఐఎల్ఆర్ఎస్ఏ వినిపిస్తోంది. 80-90 మధ్య కాలంలో నిరంతర ఆందోళనలు జరిగాయి. కాస్త గ్యాప్ తర్వాత.. 2000 సంవత్సరం నుంచి మళ్లీ ఉద్యమాలు జరిగాయి. 2024 అక్టోబర్‌లో దేశవ్యాప్త నిరసన నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద వేలాది లోకో పైలట్లు సమావేశమై, రైల్వే బోర్డుకు మెమోరాండం సమర్పించారు. అయినా చలనం లేకపోవడంతో.. ఇప్పుడు ఇండిగో సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ కేంద్రంపై ఒత్తిడి పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

"లోకో పైలట్ల ఆందోళనలు ప్రజల భద్రతకు సంబంధించిన కీలక హెచ్చరికగా భావించాలి. రైల్వే మంత్రిత్వ శాఖ తక్షణమే కొత్త నియమాలు, విశ్రాంతి విధానాలు అమలు చేయకపోతే, రైళ్ల భద్రతకు పెద్ద ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. విమానయాన రంగంలో జరిగిన సంక్షోభం తర్వాత, రైల్వేలోనూ ప్రయాణికుల ప్రాణాలను కాపాడే చర్యలు అత్యవసరం" అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# విజయ్ ర్యాలీలో గర్జించిన లేడీ సింగం

కరూర్ విషాదం నేపథ్యంలో.. టీవీకే సభలు, ర్యాలీలకు షరతులు, పరిమితులతో నిర్వహించుకునేందుకు అనుమతిస్తున్నారు. ఈ క్రమంలో.. తాజాగా పుదుచ్చేరిలో జరిగిన విజయ్ ర్యాలీ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. పరిమిత సంఖ్యలో కార్యకర్తలు(అభిమానుల్ని) అనుమతించడంతో కొందరు బలవంతంగా లోనికి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. ఆ సమయంలోనే లేడీ సింగం గర్జించింది.. మంగళవారం ఉదయం ఉప్పలం ఎక్స్‌పో గ్రౌండ్ వద్ద విజయ్ ర్యాలీ జరుగుతున్న సమయంలో టీవీకే నేత బస్సీ ఆనంద్.. బారికేడ్ల వద్దకు వచ్చి "లోపల స్థలం ఉంది.. రండి..' అంటూ జనాల్ని లోపలికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఐపీఎస్ అధికారిణి ఇషా సింగ్ వెంటనే ఆయన చేతిలో ఉన్న మైక్‌ను లాగిపడేశారు. 40 మంది ప్రాణాలు పోయాయి కదా.. మళ్లీ అలాంటి పరిస్థితులు కావాలనుకుంటున్నారా? అని ఆయన్ని ఆమె నిలదీశారు. ఈ క్రమంలో.. అనుమతించిన సంఖ్యకు మించి ఒక్కరినీ కూడా లోపలికి అనుమతించబోమని కుండబద్ధలు కొట్టారామె. దీంతో.. ఆయన మౌనంగా చూస్తూ ఉండిపోయారు. కరూర్ ఘటన తర్వాత పుదుచ్చేరి పోలీసులు కఠిన నియమాలు అమలు చేశారు. రోడ్షోకు అనుమతి లేదు, ప్రజల సంఖ్యను 5,000కి పరిమితం చేశారు. %ు=% కోడ్ పాస్ ఉన్నవారికే ప్రవేశం ఇచ్చారు. అయితే అంత జాగ్రత్తలు పాటించినా కూడా ఓ వ్యక్తి



తుపాకీతో రావడం కలకలం రేపింది. ఇషాసింగ్(28) 2020లో యూపీఎస్సీ ఆల్ ఇండియా 191 ర్యాంకర్. 2021 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఇషా సింగ్.. ప్రస్తుతం పుదుచ్చేరి పోలీస్ సూపరింటెండెంట్. ఆమె తండ్రి మాజీ ఐపీఎస్ వైపీ సింగ్(ముంబై పోలీస్? కమిషనర్‌గానూ పని చేశారు). తల్లి అభాసింగ్ లాయర్, సామాజిక కార్యకర్త. ఇషా సింగ్ నేషనల్ లా స్కూల్‌నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఐపీఎస్ కాకముందు.. లాయర్‌గా ప్రాక్టీస్ చేశారు.

## రైలు టికెట్ ధరలు మనదగ్గరే తక్కువ

ఇంటర్నెట్ డెస్క్: అభివృద్ధి చెందిన దేశాలు, పొరుగుదేశాలతో పోలిస్తే భారత్‌లోనే రైలు టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. వీటి ధరలు తక్కువగా ఉంచేందుకు గతేడాది రూ.60వేల కోట్లు సబ్సిడీ అందించామన్నారు. వయోవృద్ధులకు రైలు టికెట్ రాయితీని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అని కాంగ్రెస్ ఎంపీ ఎంకే విష్ణు ప్రసాద్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి ఈ సమాధానమిచ్చారు. "పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి ఐదు నుంచి పది శాతం మాత్రమే. గతేడాది దాదాపు రూ.60వేల కోట్లు రాయితీల కోసం అందించాం. తద్వారా ప్రయాణికుల టికెట్ ధరలు అందుబాటులో ఉన్నాయి" అని రైల్వే మంత్రి వివరణ ఇచ్చారు. కరోనా విజృంభణ సమయంలో రైళ్లలో సీనియర్ సిటిజన్ ప్రయాణ టిక్కెట్ల రుసుములో ఇచ్చే రాయితీలను కేంద్రం ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వాటిని పునరుద్ధరించలేదు.

## భారతీయుల ఆహారంలో పెద్ద లోపం ఇదే!



భారతీయుల ఆహారపు అలవాట్లపై ఓ అధ్యయనంలో ఆందోళన కలిగించే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశ ప్రజలు తమకు అవసరమైన ప్రోటీన్‌లో దాదాపు సగం బియ్యం, గోధుమ, రవ్వ, మైదా వంటి ధాన్యాల నుంచే పొందుతున్నారని తాజా నివేదిక స్పష్టం చేసింది. అయితే, ఇది నాణ్యత లేని ప్రోటీన్ అని, సులభంగా జీర్ణం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలసీ రీసెర్చ్ సంస్థ 'కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్' (సీఈఈడబ్ల్యూ) ఈ అధ్యయనాన్ని బుధవారం విడుదల చేసింది. దీని ప్రకారం, భారతీయులు సగటున రోజుకు 55.6 గ్రాముల ప్రోటీన్ తీసుకుంటున్నా, దాని నాణ్యతపైనే ప్రధాన ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, ఆహారంలో కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాల వాడకం చాలా తక్కువగా ఉండగా, వంట నూనెలు, ఉప్పు, చక్కెర వినియోగం అధికంగా ఉన్నట్లు తేలింది. "భారత ఆహార వ్యవస్థలో ఇదొక నిశ్శబ్ద సంక్షోభం. తక్కువ నాణ్యత గల ప్రోటీన్‌పై ఆధారపడటం, ధాన్యాలు, నూనెల ద్వారా అధిక కేలరీలు తీసుకోవడం, పోషకాలున్న ఆహారాన్ని తక్కువగా తినడం వంటివి తీవ్ర అసమతుల్యతకు దారితీస్తున్నాయి" అని సీఈఈడబ్ల్యూ ఫెలో అపూర్వ ఖండేల్వాల్ తెలిపారు. పేద, ధనిక వర్గాల మధ్య ఆహార వినియోగంలో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నాయని ఆమె వివరించారు. 2023-24 ఎన్ఎస్ఎస్ఓ సర్వే డేటా ఆధారంగా ఈ విశ్లేషణ చేశారు. గత దశాబ్ద కాలంలో జొన్నలు, సజ్జలు, రాగులు వంటి చిరుధాన్యాల వినియోగం ఏకంగా 40% పడిపోయిందని నివేదిక పేర్కొంది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్), పీఎం పోషణ్, అంగన్‌వాడీ వంటి ప్రభుత్వ పథకాలలో కేవలం బియ్యం, గోధుమలకే పరిమితం కాకుండా.. చిరుధాన్యాలు, పప్పులు, పాలు, గుడ్లు, పండ్లు వంటివి కూడా చేర్చాలని అధ్యయనం సిఫార్సు చేసింది.

## పూర్తి డేటాతో రండి'..
## ఇండిగో సీఈవోకు డీజీసీఏ ఆదేశం



**ఇంటర్నెట్ డెస్క్:** ఇండిగో విమాన కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయాలతో ఇటీవల లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సంస్థ సర్వీసుల్లో 10 శాతం కోత విధిస్తూ కేంద్రం ఇప్పటికే చర్యలు తీసుకుంది. ఈ క్రమంలోనే ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తమ ముందు హాజరుకావాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఇటీవలి పరిణామాలకు సంబంధించిన పూర్తి డేటాతో ఈ నెల 11న డీజీసీఏ కార్యాలయానికి రావాలని ఓ ప్రకటనలో తెలిపింది. "ఇండిగో సీఈవో, సంబంధిత విభాగాల సీనియర్ అధికారులు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డీజీసీఏ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరు కావాలి. ఇటీవలి అంతరాయాలకు సంబంధించిన సమగ్ర డేటా, అప్‌డేట్‌లు, పూర్తి నివేదికతో రావాలి" అని డీజీసీఏ ఆదేశించింది. విమాన సర్వీసుల పునరుద్ధరణబీ పైలట్లు, సిబ్బంది నియామకాల ప్రణాళికబీ పైలట్లు, క్యాబిన్ సిబ్బంది సంఖ్య వివరాలుబీ రద్దయిన విమానాల సంఖ్యబీ రీఫండ్‌లు తదితర పూర్తి సమాచారాన్ని అందజేయాలని సూచించింది. ఇండిగో వ్యవహారంపై దర్యాప్తు కోసం డీజీసీఏ ఇప్పటికే నలుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలి అంతరాయాలకు దారితీసిన కారణాలను గుర్తించడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. కమిటీ నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ ఇప్పటికే వెల్లడించింది. డీజీసీఏ ఇప్పటికే ఓసారి ఇండిగో సీఈవోకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకుంది. కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు మరికొంత సమయం కావాలని విమానయాన సంస్థ కోరింది.

## పులి వేషంలో అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యే

**ముంబై:** ఒక ఎమ్మెల్యే పులి వేషంలో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. తన నియోజకవర్గంలో చిరుత పులుల దాడులు పెరుగడంపై ఈ మేరకు నిరసన వ్యక్తం చేశారు. జనంపై చిరుతల దాడి గురించి గత పదేళ్లుగా తాను మొరపెట్టుకుంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మహారాష్ట్రలో ఇటీవీల చిరుతల దాడులు ఎక్కువయ్యాయి. జున్నార్‌లో గత మూడు నెలల్లో చిరుతల దాడుల్లో 55 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. కాగా, ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే శరద్ సోనావానే వినూత్నంగా నిరసన తెలిపారు. పులి మాదిరి దుస్తులు ధరించి ఆ వేషంలో అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా శివసేనకు చెందిన జున్నార్ ఎమ్మెల్యే శరద్ మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అంతటా పెరుగుతున్న చిరుతపులి దాడులపై ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడానికి పులి వేషధారణ డ్రెస్ వేసినట్లు తెలిపారు. మరోవైపు ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి దాదాపు దశాబ్ద కాలంగా తాను ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే శరద్ తెలిపారు. చిరుతపులి దాడులపై రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి ప్రకటించాలని డిమాండ్ చేశారు. '2014 నుంచి నేను ఈ సమస్యను లేవనెత్తుతున్నా. కానీ ప్రభుత్వం నన్ను విస్మరిస్తూనే ఉంది' అని అన్నారు. చిరుతలను బంధించేందుకు రెస్క్యూ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

# 890 గ్రామాల్లో ఏకగ్రీవం

-మొదటిపేజీ తరువాయి

ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు. మొదటి దశ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లన్నీ జరిగినట్లు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని దేవి ప్రకటించారు. పంచాయితీ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను ఆమె బుధవారం మీడియాకు వెల్లడించారు. రేపు మొదటి దశ సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్.. మధ్యాహ్నం 2గంటల నుంచి కౌటింగ్ ఉంటుంది. రేపు సాయంత్రం ఉప సర్పంచ్ ఎన్నిక లేదంటే ఎల్లుండి ఉంటుంది. ఇప్పటికే అబ్జర్వర్ల, మైక్రో అబ్జార్వుల నియామకం జరిగింది. ఓటర్ స్లిప్ లు పంపిణీ దాదాపు పూర్తి అయింది. సిబ్బందికి శిక్షణ ఇప్పటికే పూర్తి అయిందని వెల్లడించారామె.

సీఎం రేవంత్ రెడ్డిపై ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన ఫిర్యాదు పైనా ఆమె స్పందించారు. ఆ ఫిర్యాదును ఎన్నికల సంఘం ఎంసీసీ(%వీశీఎవత్రీ జశీఎవ శీట జశీఅఎబష్%) కమిటీకి పంపాం. ఆ కమిటీ నివేదిక తర్వాత తదుపరి చర్యలు ఉంటాయి. రెండు సంవత్సరాల ప్రజా పాలన ఉత్సవాల కోసం అనుమతి అడిగారు. మేం అనుమతి ఇచ్చాం అని అన్నారామె.

**మొత్తం మండలాలు నోటిఫై: 189**



గ్రామ పంచాయతీలు నోటిఫై: 4236
వార్డులు నోటిఫై: 37,440
పోలింగ్ స్టేషన్లు: 37,562
ఫేజ్%-%1 ఓటర్ల సంఖ్య: 56,19,430
పురుషులు: 27,41,070
మహిళలు: 28,78,159
ఇతరులు: 201
**పోలింగ్‌కు వెళ్లే %+్రా%లు: 3,834**
పోలింగ్‌కు వెళ్లే వార్డులు: 27,628
సర్పంచ్ అభ్యర్థులు: 12,960
వార్డ్ మెంబర్ అభ్యర్థులు: 65,455
%=ూ%లు నియామకం: 3,591

పోలింగ్ సిబ్బంది: 93,905
మైక్రో అబ్జర్వర్లు: 2,489 (మూడూ దశలకు)
వెబ్‌కాస్టింగ్ కోసం గుర్తించిన పోలింగ్ స్టేషన్లు: 3,461
బ్యాలెట్ బాక్సులు అందుబాటులో: 45,086

ఇక ఎన్నికల మోడల్ కోడ్ ఉల్లంఘన కేసులు.. సీజ్‌లు తదితర వివరాలను ఏడీజీ మహేష్ భగవత్ వెల్లడించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి..

**ఎన్నికల మోడల్ కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు: 3,214**

ప్రివెంటివ్ యాక్షన్‌లో బౌండ్ ఓవర్ వ్యక్తులు: 31,428
డిపాజిట్ చేసిన లైసెన్స్ ఆయుధాలు: 902
సీజ్ చేసిన నగదు: ?1,70,58,340
సీజ్ చేసిన మద్యం: ?2,84,97,631
డ్రగ్స్ / నార్కోటిక్స్: ?2,22,91,714
విలువైన లోహాలు / ఆభరణాలు: ?12,15,500
ఇతర వస్తువులు: ?64,15,350
మొత్తం సీజ్ విలువ: ?7,54,78,535

రేపు తెలంగాణ రాష్ట్రంలో మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంతో.. రాష్ట్ర వ్యాప్తంగా 243 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని.. అక్కడ డబుల్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఏడీజీ మహేష్ భగవత్ తెలిపారు.

# కలహాల కాపురం కాంగ్రెస్‌ను ఏం చేస్తుందో

**హైదరాబాద్ :** కాంగ్రెస్‌లో కలహాలు కామన్. ఓ నేత అంటే మరో లీడర్‌కు పడదు. ఇంకో నాయకుడి ఎదుగుదలను మరొక నేత డైజెస్ట్ చేసుకోలేరు. ఇక పవర్‌లోకి వచ్చాక ఈ గొడవ ఇంకా ఎక్కువైంది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల వేళ.. ఇంటి పోరు హస్తం పార్టీకి హెడెక్‌గా మారిందట. మరీ ముఖ్యంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నల్గొండ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఆధిపత్య పోరు..సర్పంచ్ ఎన్నికల్లో పోటీనే మార్చేసిందట. ఏ ఊరికి వెళ్లినా కనీసం ఇద్దరు నేతలు కాంగ్రెస్ పార్టీ నుంచే పోటీ ఉండటంతో.. ఎక్కడ తమ పుట్టి మునుగుతుందేమోనని టెన్షన్ పడుతున్నారట హస్తం పార్టీ పెద్దలు.అధికార హస్తం పార్టీకి నల్గొండ జిల్లా కంచుకోట. 12 అసెంబ్లీ సీట్లు ఉంటే ఒక్క సూర్యాపేటలో మినహా మిగతా 11 సీట్లను తన ఖాతాలో వేసుకుంది కాంగ్రెస్ పార్టీ. జిల్లాలో కీలక పదవులన్నీ కాంగ్రెస్ నేతల చేతుల్లోనే ఉన్నాయి. చాలా ముఖ్యమైన పంచాయతీ ఎన్నికల్లోనే హస్తం పార్టీకి అసలు సమస్య వచ్చి పడిందట. ఇన్నాళ్లుగా లీడర్ల మధ్య నడిచిన కోల్డ్ వార్ కాస్త.. వర్గపోరుగా మారి..రచ్చకెక్కి ఇంటిపోరును రోడ్డున పడేస్తుందట. ఇప్పటికే పాత, కొత్తగా విడిపోయిన అధికార పార్టీ నేతలు పార్టీలో కుంపటి పెట్టారట. జరుగుతున్న పరిణామాలు తెలుస్తున్నా..నోరెత్తలేని పరిస్థితుల్లో ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నారని ఆ పార్టీ సీనియర్ లీడర్లే చెబుతున్నారు. ముఖ్యంగా జనరల్ స్థానాల్లో ఇటువంటి ఇంటి పోరు ఎక్కువగా ఉందని అంటున్నారు హస్తం నేతలు.ఆధిపత్య పోరుతో పల్లె పోరు అధికార హస్తం పార్టీకి చెమటలు పట్టిస్తోందట. ఉమ్మడి జిల్లాలో దాఖలైన నామినేషన్లను పరిశీలిస్తే దాదాపు అన్నిచోట్ల పోటీ కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగానే ఉంటోందట. హస్తం పార్టీ లీడర్లే వర్గాలుగా విడిపోయి పోటీ పడుతున్నారట. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఒరిజినల్ కాంగ్రెస్..వలస కాంగ్రెస్ లీడర్ల మధ్య గట్టి ఫైట్ నడుస్తోందట. సీనియర్ కాంగ్రెస్ నేతల అనుచరులు కూడా రంగంలోకి దిగడంతో బుజ్జగింపులు కత్తి మీద సాములాగా మారాయంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు బుజ్జగించినా పెద్దగా ఫలితం ఇవ్వకపోవడంతో తలలు పట్టుకున్నారట.తమ నేతల మధ్య పోటీ ఎక్కడ విపక్షాలకు మేలు చేస్తుందోనన్న టెన్షన్ అధికార పార్టీ నేతల్లో కనిపిస్తోందట. పైకి మాత్రం ఎవరు గెలిచినా తమ పార్టీ వారే కదా అంటున్నప్పటికీ..ఇంటిపోరు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం తాను బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గానికి చెందిన వారు కూడా నామినేషన్లు వేశారట.మొదటి దశ పోలింగ్ జరిగే మెజార్టీ పంచాయతీల్లో



దాదాపుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గీయులే బరిలో ఉన్నారట. రాజకీయంగా ప్రభావం చూపే సర్పంచ్ ఎన్నికల్లో మంత్రి అనుచరులు బరిలో నిలవడంతో నకిరేకల్ హస్తం రాజకీయం వేడెక్కుతోంది. మార్కెట్ కమిటీల నియామకం నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం మధ్య గ్యాప్ పెరిగిందనే ప్రచారం బలంగా ఉంది. అటు మంత్రి, ఇటు ఎమ్మెల్యే కావడంతో సీనియర్ నేతలు కూడా తమకు ఎందుకొచ్చిన లొల్లి అని మౌనంగా ఉంటున్నారట.మంత్రి అండ చూసుకొని కొందరు గ్రామ, మండల స్థాయి నేతలు వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే వేముల వీరేశం అసహనంగా ఉన్నారట. మంత్రి కూడా నో డిస్కషన్స్..మన మనుషులు బరిలో ఉండాల్సిందేనని పట్టుబట్టడంతో పలు చోట్ల పోటీ తప్పలేదని అంటున్నారు. అటు మంత్రి, ఇటు ఎమ్మెల్యే వ్యూహాలకు పదును పెడుతుండటంతో నకిరేకల్ కాంగ్రెస్ రాజకీయం వేడుక్కుతోంది. ఇక తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గీయులు, దివంగత నేత దామోదర్ రెడ్డి వర్గీయులు పోటా పోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. నియోజకవర్గంలో బరిలో ఉన్నవారిలో ఎక్కువ మంది తమ పార్టీ వాళ్లేనని హస్తం పార్టీ నేతలే చెప్తున్నారు.కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్‌గా విడిపోయిన క్యాడర్..ఎవరికి వారు నామినేషన్లు వేశారు. నియోజకవర్గంలోని 90శాతం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సపోర్టర్సే బరిలో ఉన్నారుట. పలుచోట్ల ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులు పోటీలో ఉండటంతో క్యాడర్ తలలు పట్టుకుంటున్నారట. ఓవైపు ఎమ్మెల్యే వర్గం, మరోవైపు దామోదర్ రెడ్డి వర్గంగా విడిపోయి ఎవరికి వారు పోటీ చేస్తుండడంతో ఎవరికి ఎవరు నచ్చచెప్పాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందట.సూర్యాపేట నియోజకవర్గంలో దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి వర్గంగా విడిపోయి బరిలో నిలిచారు. ఇక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చెందిన హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల్లోనూ పలుచోట్ల సొంత పార్టీ నేతలే పోటీ పడుతుండటం ఆశ్చర్యంగా మారింది. మొదటి నుంచి పార్టీని నమ్ముకొని పనిచేస్తే..రాకరాక ఈ సారి అవకాశం వచ్చిందని..సమీకరణాల పేరుతో కొత్తవారికి టికెట్ ఇస్తున్నారంటూ పాత క్యాడర్ తీవ్ర ఆందోళనకు గురవుతోందట.మిర్యాలగూడలో కూడా పలు గ్రామాల్లో అధికార పార్టీ నేతల మధ్యే హోరాహోరీ పోరు కొనసాగుతోంది. పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికలు కాకపోవడం..ఎవరు గెలిచినా తమ పార్టీనే కదా అన్న ధీమాతో ఎమ్మెల్యేలు పలుచోట్ల పల్లె పాలిటిక్స్ జోలికి పోవడం లేదు. ఎవరు గెలిచినా పార్టీకి నష్టం లేదని ఎమ్మెల్యేలే అంటున్నారట. అయితే ముఖ్యనేతలను నమ్ముకొని పోటీ చేసి ఆర్థికంగా నష్టపోతే తమ పరిస్థితి ఏంటని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారట.మరోవైపు అధికార పార్టీ అన్న తర్వాత ఆశావహులు ఎక్కువగా ఉంటారని కవర్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఇదే అదనుగా వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో తమ మద్ధతుదారులను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ ఉవ్విళ్లూరుతోంది. పలుచోట్ల వామపక్ష పార్టీలతో అవగాహన కుదుర్చుకుంటూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు గులాబీ లీడర్లు.

# లోకల్ లైట్...

**హైదరాబాద్ :** పార్టీ పవర్‌లో లేదు. పైగా సిచ్యువేషన్స్ బాలేవు. పోనీ పట్టుబట్టి అభ్యర్థులను గెలిచిపించినా.. ఎన్నికయ్యాక వాళ్లు పార్టీలో ఉంటారో జంప్ అవుతారో తెలియదు. ఎందుకొచ్చిన టెన్షన్. లైట్ తీసుకుంటే పోలా అంటోందట బీఆర్ఎస్. అందుకే సర్పంచ్ ఎన్నికలపై గులాబీ పార్టీ సీరియస్‌గా ఫోకస్ పెట్టడం లేదన్న టాక్ వినిపిస్తోంది. ఓవైపు సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని జిల్లాల టూర్ చేస్తుంటే..బీఆర్ఎస్ మాత్రం కనీసం పట్టించుకోవడం కాదు కదా..ఓ సమీక్ష కూడా చేయకపో వడం చర్చకు దారితీస్తోంది.తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రాజకీయం అంతకంతకు హీటెక్కుతోంది. నువ్వానేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు ప్రధాన పార్టీల అభ్యర్థులు. చాలా చోట్ల కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నడుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి అయితే పంచాయతీ ఎన్నికల వేళ..జిల్లా టూర్‌లో బీఆర్ఎస్‌పై విమర్శల దాడి చేస్తున్నారు. ప్రజాపాలన రెండేళ్ల సంబరాల పేరుతో జిల్లాల్లో పర్యటిస్తున్న రేవంత్..సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వరాల జల్లులు కురిపిస్తున్నారు. వెళ్లిన చోటల్లా పెద్దఎత్తున నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు ముఖ్యమంత్రి. సాధ్యమైనంత వరకు మెజారిటీ పంచాయతీలను గెలుచుకోవాలని దిశానిర్దేశం చేస్తున్నారు. ఇండైరెక్ట్‌గా పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని చెబుతున్నారు. దీన్ని బట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలను ఎంత సీరియస్‌గా తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు.ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మాత్రం పంచాయతీ ఎన్నికలను లైట్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమి తర్వాత ఇంకాస్త నిరాశ చెందిన గులాబీ పార్టీ ఇంకా దాని నుంచి బయటకు రాలేకపోతోందన్న చర్చ జరుగుతోంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు అంటే ఎలాగూ అధికార పార్టీదే పైచేయి ఉంటుంది. పైగా పట్టుబట్టి అభ్యర్థులను పెట్టి గెలిపించినా వారు పార్టీలో ఉంటారో లేదోనన్న డైలమా ఉందట. అన్నింటికి మించి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఫండింగ్ చేయడం కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ ఇంచార్జ్‌లకు ఇప్పుడున్న పరిస్థితుల్లో భారంగా మారనుంది.ఈ అంశాన్నింటిని దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ ఎన్నికలను లైట్ తీసుకుందట బీఆర్ఎస్. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉంటుంది కాబటి..అప్పుడు ఎంతో కొంత ఫోకస్ చేయాలని భావిస్తోందట. మెయిన్‌గా అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా పని చేసుకుంటూ పోవాలనేది బీఆర్ఎస్ కారు పార్టీ ఆలోచనగా చెబుతున్నారు. 20 నుంచి 30 నియోజకవర్గాలు మినహా మిగతా నియోజకవర్గలో బీఆర్ఎస్ నేతలు పంచాయతీ ఎన్నికలను అంత సీరియస్‌గా తీసుకోవడం లేదని తెలంగాణ భవన్ వర్గాల్లోనే చర్చ నడుస్తోంది. పార్టీ క్యాడర్ స్ట్రాంగ్‌గా ఉన్నచోట..ఎమ్మెల్యేలు అండదండలు ఉన్న దగ్గర..కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అంటున్నారట బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు. రాష్ట్ర పార్టీ మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలను పెద్దగా పట్టించుకోవడం లేదని..అంతర్గతంగా మాజీ మంత్రులు ఓసారి జిల్లాల వారీగా సమీక్ష చేశారని అంటున్నారు.పంచాయతీ ఎన్నికలను కారు పార్టీ లైట్ తీసుకోవడానికి ఎన్నో రీజన్స్ ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు సర్పంచ్‌లను, వార్డు సభ్యులను గెలిపించుకున్నా ఆ తర్వాత వాళ్లను అధికార కాంగ్రెస్.. పార్టీలో చేర్చుకుంటుందని బీఆర్ఎస్ భావిస్తోందట. ఇప్పటికే చాలాచోట్ల బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలనుకున్న సర్పంచ్ అభ్యర్థులు..కాంగ్రెస్ నేతల ప్రలోభాలకు వెళ్లిపోయారని గులాబీ పార్టీ నేతలు వాపోతున్నారు. దీంతో కారు పార్టీ నుంచి పోటీ చేసేందుకు కొన్నిచోట్ల అభ్యర్థులు కూడా లేరన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ తాము బలపరిచిన అభ్యర్థులు గెలిచినా..అభివృద్ధి పేరుతో హస్తం గూటికి చేరే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది. అయితే పరిస్థితులు ఎలా ఉన్నా స్థానిక ఎన్నికలపై పార్టీ చేతులు ఎత్తేస్తే రానున్న రోజుల్లో క్యాడర్ చేజారిపోయే ప్రమాదం ఉందని బీఆర్ఎస్‌లో అంతర్గత చర్చ జరుగుతోంది

## స్టార్టప్‌లకు కేంద్రంగా హైదరాబాద్

-మొదటిపేజీ తరువాయి

నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా? లేదా? అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నాను. ఓయూకి వెళ్లే ధైర్యం ఎందుకు చేస్తున్నారని గతంలో నన్ను చాలా మంది అడిగారు. నాది ధైర్యం కాదు.. అభిమానం. మన భవిష్యత్తు ప్రణాళికలు రాసుకునేందుకు ఇక్కడికి వచ్చాను. ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చదిద్దాలనేది నా సంకల్పం.

**ఎంతోమంది ప్రముఖులను ఓయూ అందించింది**

తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు?

**విద్య మాత్రమే ఆత్మగౌరవాన్ని పెంచుతుంది**

నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడుతున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

**చైనాకు కూడా ఇంగ్లిష్ రాదు.. కానీ..**

విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండి” అని రేవంత్ అన్నారు.

**ఓయూకు రూ.వెయ్యికోట్లు.. ఉత్తర్వులు జారీ**

ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ మోసం చేశాడని మండిపడ్డారు. రూ. 2 లక్షల రుణ మాఫీ కావాలంటే రూ. 50 వేల కోట్లు కావాల్సి ఉంటుందన్నారు. రూ. 12 వేల కోట్లతో కేవలం 25 శాతం మందికి మాత్రమే రుణ మాఫీ చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఏమైనాయి సీఎం రేవంత్ రెడ్డి అంటూ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తాము ఇచ్చిన ఉద్యోగాలను నువ్వు ఇచ్చినట్లు చెప్పుకుంటావా? అని సీఎం రేవంత్ రెడ్డిపై ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. అధికారంలోకి వచ్చి.. రెండేళ్లు అయినా ఇంకా అబద్దాలే చెబుతావా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలు ఇచ్చి.. ఒక్కటీ అమలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఈ పర్యటనలో ఇన్సురెన్స్ బాండ్లను కేటీఆర్ పంపిణీ చేశారు. 2023 ఏడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఇక పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల ఫలితాలతో ప్రతిపక్షానికి పరిమితమైంది. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ఇచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా.. ఇంకా అమలు చేయడం లేదంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ వరుసగా విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే.

## తెలంగాణలో ఇలా

**హైదరాబాద్ :** తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 16వ తేదీ దాకా చలి గాలులు వీస్తాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించారు. రాబోయే 7 రోజుల్లో చలిగాలులకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. డిసెంబర్ 10 నుంచి 13వ తేదీ మధ్య చలిగాలులు ఎక్కువగా ఉంటాయన్నారు. తాజాగా ఉదయంపూట అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి.సంగారెడ్డిలో 6.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అసిఫాబాద్ 6.6, ఆదిలాబాద్ 6.8, వికారాబాద్ 7.8, కామారెడ్డి 8.2, నిజామాబాద్ 8.4, మెదక్ 8.4, రంగారెడ్డి 8.4, సిద్దిపేట 8.9, నిర్మల్ 9.0, సిరిసిల్ల 9.2 ఉష్ణోగ్రతలు ఈ ఉదయం నమోదు అయ్యాయి.భాగ్యనగరంలోనూ చలి వణికిస్తోంది. శేరిలింగంపల్లి 8.4, రాజేంద్రనగర్ 10.1, అల్వాల్ 10.6, బీహెచ్ఈఎల్ 10.6, ఆర్సీ పురం 12.2, నేరెడ్‌మెట్ 12.4, చందానగర్ 12.4, కంచన్‌భాగ్ 13.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.జనాలు విపరీతమైన చలి కారణంగా ఎక్కువగా ఇళ్లలోనే ఉండిపోతున్నారు. మంటలకు దగ్గరగా ఉంటున్నారు. ఏఎస్ఆర్ జిల్లాలోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కప్పేసింది. ఉదయంపూట ఎటు వెళ్లలేని పరిస్థితి. పొగమంచుతో దారులు సరిగా కనిపించడం లేదు. ఆదివారం జి మాడుగులలో 5.3 డిగ్రీల సెల్సియస్, ముంచింగిపుట్టులో 7.7 డిగ్రీలు, అరకు వ్యాలీలో 8.9, లంబసింగిలో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చింతపల్లె వద్ద 9.5 డిగ్రీలుగా నమోదైంది. శనివారం రాత్రి, ఆదివారం ఉదయం గడ్డకట్టే పరిస్థితులు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. విశాఖ నగరంలో అత్యల్ప ఉష్ణోగ్రత 17.4 డిగ్రీలకు పడిపోవడంతో ప్రజలు చలిగా భావించారు. శ్రీకాకుళం జిల్లా కళింగపట్నంలో ఆదివారం 15.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా తీరప్రాంతం, రాయలసీమ ప్రాంతాలలో ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రతలు 1 నుంచి 2 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయాయి. రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత తగ్గనున్నట్టుగా వాతావరణ శాఖ అంచనా వేసింది.దిత్వా తుపాను, వర్షపాతం కారణంగా నవంబర్‌లో పర్యాటకుల రాక తగ్గిందని ఏఎస్ఆర్ జిల్లాలోని స్థానికులు తెలిపారు. మళ్లీ పర్యాటక రాక పెరుగుతుందని భావిస్తున్నారు.అంతకుముందు నవంబర్ 19వ తేదీన చింతపల్లెలో ఈ సీజన్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత 6.8 డిగ్రీలుగా నమోదైంది. జనవరి 8, 2023లో చింతపల్లెలో 1.5 డిగ్రీల సెల్సియస్‌ని తాకింది. ఉదయం వేళల్లో ప్రయాణికులు ఎటైనా వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొగమంచు కప్పేస్తుంది. రహదారులు కనిపించడం లేదు. రాబోయే రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

# అశ్వత్థామ పాత్రలో మెప్పించిన సాంబమూర్తి శర్మ

**సామాన్యుడి అస్త్రం జనగామ** హైదరాబాద్, డిసెంబర్9: హైద్రాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభ మెయిన్‌హాల్‌లో మంగళవారం జరిగిన "శ్రీకృష్ణ రాయబారం" పద్యనాటకంలో జనగామ జిల్లా కళాకారులు అద్భుత ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇందులో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయ పూజారి గంగు సాంబమూర్తి శర్మ పోషించిన అశ్వత్థామ పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన గాత్రం, పద్యాల ఉచ్చారణ, హావభావాలతో పాత్రలో ఒదిగిపోయిన ఆయన నటనను గురువులు, కళాభిమానులు, సహకళాకారులు ప్రశంసించారు. నెల్లుట్ల లక్ష్మణరావు%-%అనసూయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్‌రావు పర్యవేక్షణలో నాటకం నిర్వహించారు. తిరుపతి వెంకటకవులు రచించిన "పాండవోద్యోగము" నాటకంలోని ఘట్టాలు విజయవంతంగా ప్రదర్శితమయ్యాయి. సంగీత సారథ్యం సురభి కొండలరావు అందించారు. తొలి ఘట్టం పడకశీనులో శ్రీకృష్ణుడిగా గంగు ఆంజనేయ శర్మ, అర్జునుడిగా పన్నీరు రాజు, దుర్యోధనుడిగా గంగు నాగరాజ శర్మ నటించారు. రెండో ఘట్టం ఉపప్లావ్యంలో కాటంరాజు శ్రీకృష్ణుడిగా, కొండా శ్రీనివాస్ ధర్మరాజుగా, గంగు నాగరాజ శర్మ భీముడిగా, పన్నీరు రాజు అర్జునుడిగా, రాజా నరసింహరెడ్డి నకులుడిగా, నామాల సిద్ధులు సహదేవుడిగా, అరుంధతి ద్రౌపదిగా నటించారు. మూడో ఘట్టం శ్రీకృష్ణ రాయబారంలో వైకుంఠం శ్రీకృష్ణుడిగా, గంగు ఆంజనేయ శర్మ ధృతరాష్ట్రుడిగా, కర్ణుడిగా, రాజనర్సింహరెడ్డి వికర్ణుడిగా, నామాల సిద్ధులు భీష్ముడిగా, కొండా శ్రీనివాస్ ద్రోణాచార్యుడిగా, పులి లక్ష్మీనరసింహమూర్తి కృపాచార్యుడిగా, అశ్వద్ధామ గా గంగు సాంబమూర్తి శర్మ నటించి నాటకానికి శ్రీకారం చుట్టారు. ప్రదర్శన మొత్తానికి జనగామ కళాకారుల సామూహిక ప్రతిభ కీలక ఆకర్షణగా నిలిచింది. నెల్లుట్ల



ఫౌండేషన్ వారి సౌజన్యంతో శ్రీ నెల్లుట్ల రవీందర్ రావు గారి పట్టుదల ప్రోత్సాహాలతో జనగామ కళాకారులను తయారుచేసి తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లా కే వన్నె తెచ్చారు అని జనగామ పట్టణ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.దసురభి కొండలరావు సంగీత సారథ్యం రంగస్థలం పౌరాణిక నాటకానికి ఎంతో విశిష్టంగా పట్టుగొమ్మగా నిలిచింది

# ప్రమాదాల నివారణకు స్వీయ రక్షణే శ్రీరామరక్ష

ఏరియా జిఎం దుర్గం రాంచందర్

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు ఏరియా పీకే ఓసి 2 లో నిర్వహించిన 56వ రక్షణ పక్షోత్సవాల సందర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా జిఎం దుర్గం రాంచందర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. కన్వీనర్ సిహెచ్. వెంకటరమణ నేతృత్వంలో బుధవారం ఉదయం రక్షణ తనిఖీ బృందం పీకే ఓసి%-%2 ను సందర్శించింది. ఈ సందర్భంగా "రక్షణ సందేశం" నాటిక ఆలోచింపజేసి ఆకట్టుకుంది. రక్షణపై జిఎం సూచనలు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ ...ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి స్వీయ రక్షణతో పాటు తోటి ఉద్యోగుల భద్రతకూ బాధ్యత వహించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ పూర్తిగా మానుకోవాలని, ఎల్లప్పుడూ అప్రమత్తతతో రక్షణ ప్రమాణాలను పాటించాలని సూచించారు. అలాగే సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ , స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్లు (%యూ్రాం%) ప్రకారం వ్యవహరించడం వల్ల ప్రమాద రహిత సింగరేణి సాధ్యమవుతుందని తెలిపారు. కన్వీనర్ వెంకటరమణ సందేశం విశిష్ట అతిథి సిహెచ్ వెంకటరమణ మాట్లాడుతూ ు రక్షణ ఇంటినుంచే ప్రారంభమవుతుందని, క్రమశిక్షణకు తొలి గురువు తల్లిదండ్రులేనని, తెలిసిన రక్షణ నియమాలను ఆచరణలో పెట్టడమే నిజమైన శిక్షణ అని పేర్కొన్నారు. భారీ యంత్రాల నిర్వహణలో ఉండే ప్రమాదాల నివారణపై డ్రైవర్లు, ఆపరేటర్లకు ఆయన పలు సూచనలు చేశారు. రక్షణకు సంబంధించిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన కార్మికులను బహుమతులతో ప్రోత్సహించారు. నాటిక రక్షణ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ మాజీ సింగరేణి కార్మికుడు యస్.డి. నాసర్ పాషా రచనా, దర్శకత్వంలో కళాకారులు ప్రదర్శించిన "రక్షణ సందేశం" నాటిక అందర్నీ ఆకట్టుకుంది. విద్యుత్ ప్రమాదానికి గురైన వ్యక్తిని సిపిఆర్ ద్వారా ప్రాణాలు రక్షించే విధానాన్ని డాక్టర్ తాళ్లూరి సురేష్ పర్యవేక్షణలో కార్మికుడు అనిల్ అద్భుతంగా ప్రదర్శించాడు. బహుమతుల ప్రదానం ప్రతిజ్ఞ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా పీకే ఓసి యాజమాన్యం నిర్వహించిన వృత్తి నైపుణ్య పోటీల్లో విజయం సాధించిన కార్మికులకు, నాటిక కళాకారులకు, గాయకులకు, ఆర్కెస్ట్రా సభ్యులకు వేదికపైనే బహుమతులు అందజేశారు. అనంతరం అందరూ కలిసి సామూహిక రక్షణ ప్రతిజ్ఞ చేశారు. సందర్శన రక్షణ తనిఖీలు కార్యక్రమంలో భాగంగా : ఏరియా జిఎంకి, రక్షణ తనిఖీ బృందానికి పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి రమేష్, సంఘ నాయకులు, కార్మికులు ఘన స్వాగతం పలికారు. గని ప్రాంగణంలో రక్షణ జెండా ఎగురవేశారు. కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రక్షణ తనిఖీ బృందం :పని ప్రదేశాలు, విద్యుత్ పరికరాల వినియోగం, వ్యక్తిగత రక్షణ పరికరాలు %వర్క్‌షాప్‌లు, డంప్‌యార్డులు, పర్యావరణ పరిరక్షణ చర్యలు తదితర అంశాలను ఓబి కంపెనీతో కలిపి క్షుణ్ణంగా తనిఖీ చేసింది. పీకే ఓసి గని, కార్యాలయాలను సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో సుందరంగా అలంకరించారు.




పాల్గొన్నవారుజి ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి యం. రమేష్, గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరి వై. రాంగోపాల్, ప్రాతినిధ్య సంఘ ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ వత్సవాయి కృష్ణంరాజు, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు వి. మదన్ నాయక్, ఏరియా ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాసాచారి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావు, ఏజిఎం సిహెచ్ రాంబాబు, ఇన్‌ఛార్జ్ ఏరియా ఇంజనీర్ జె. వీరభద్రుడు, ఇన్స్పెక్షన్ కమిటీ బృందం సభ్యులు కె. వెంకటేశ్వ రెడ్డి, ఎస్. ప్రవీణ్ కుమార్, ఎస్. నర్సింగ రావు, ఎ. భాస్కర్ రావు, డా. టి. సురేష్, యం. సాంబయ్య, పి.వి. సత్య కిరణ్, యం. వెంకట రత్నం, ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్, సేఫ్టీ అధికారి యం. లింగ బాబు, సంక్షేమ అధికారి వంశీ కృష్ణ, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, కార్మికులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంజంగిపాడు అభివృద్ధికి నాంది

అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చొరవ ఫలించింది గ్రామంలో సీసీ రోడ్డు కల నెరవేరింది – పేసా కమిటి ఉపాధ్యకుడు లకే,రామకృష్ణ

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా, జి. మాడుగుల మండలం సోలభం పంచాయతీ పరిధిలోని వంజంగిపాడు గ్రామం ఎన్నేళ్లుగానో ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు కోసం ఈరోజు నిజమైన మార్పు ప్రారంభమైంది. గ్రామాభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ దృష్టిసానుభూతి, స్పందనాత్మక పరిపాలనతో రోడ్డు నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. సుమారు రూ. 20 లక్షల ఎం.జీ.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో ఆమోదం వంజంగిపాడు గ్రామ ప్రజల తరతరాలుగా ఉన్న అభివృద్ధి ఆకాంక్షను నెరవేర్చేందుకు పీసా ఉపాధ్యక్షులు లకే రామకృష్ణ చేసిన కృషి, వారి నిరంతర ఫాలోఅప్‌కు జిల్లా పరిపాలన స్పందించింది. దీంతో రూ. 20 లక్షల నిధులను ఎం.జీ.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం కింద మంజూరు చేసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించేందుకు అధికారికంగా ఆమోదం తెలిపింది. గ్రామస్తులు మాట్లాడుతూ "ఇన్నేళ్లుగా రోడ్డు లేకపోవడంతో మా ఊరికి చేరుకోవడం పెద్ద సవాలైపోయేది. రోగులను తీసుకెళ్లడం, పంటలు, కూలీలు, పిల్లలుఅందరికీ ఇబ్బందే. ఈ రోజు కలెక్టర్ చొరవ వల్ల మా ఊరు వెలుగులు చూసింది" అని భావోద్వేగంతో తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథుల సందడి సీసీ రోడ్డు ఆమోదం నేపథ్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొని గ్రామస్తులతో కలిసి అభినందనలు వ్యక్తం చేశారు. పాల్గొన్న ప్రముఖులు: సోలాభం పంచాయతీ సర్పంచ్ ఐసరం హనుమంతరావు మాజీ ఎంపీపీ గంగరాజు (బుజ్జి) టీడీపీ సీనియర్ నాయకులు మత్స్యరాస రామరాజు పంచాయతీ రాజ్ శాఖ జే.ఇ.మాణిక్యం ఇంజినీరింగ్ శాఖ అధికారులు గోపాల్, గోవర్ధన్ టీడీపీ నాయకులు మాధుల బాలకృష్ణ గ్రామ పెద్దలు: లకే అబ్బాయి దొర, మంగళి దొర, తెల్లన్న దొర, రాజాం దొర, రామలింగం, మత్యకొండబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువత, మహిళలు, వృద్ధులు పెద్ద



ఎత్తున హాజరయ్యారు. గ్రామ అభివృద్ధికి కొత్త దిక్సూచి వంజంగిపాడు లాంటి అతి అంతరాల గ్రామాల్లో రోడ్డు అభివృద్ధి జరగడం స్థానికులకు నిజమైన జీవన మార్పు. ఈ రోడ్డు గ్రామంలో రవాణా, వైద్యం, విద్య, వ్యవసాయం, మార్కెట్‌కు చేరిక వంటి అన్ని రంగాల్లో ఒక కొత్త దశను తెరిచే మైలురాయిగా నిలుస్తుందని ప్రజలు పేర్కొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడు మజ్జి లక్ష్మణ్ కన్నుమూత

కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకుడు పాంగి పాండురంగ స్వామిలిలి

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ముంచంగిపుట్ (అల్లూరి జిల్లా): టిడిపి సీనియర్ కార్యకర్త, మజ్జిగూడ గ్రామ పెద్ద మజ్జి లక్ష్మణ్ (మజ్జి చిన్ని వల్ల తాత) అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన ఘటన ముంచంగిపుట్టు మండలంలో తీవ్ర విచారాన్ని మిగిల్చింది. పార్టీకి కట్టుబడి పనిచేసిన నిస్వార్థ కార్యకర్తను కోల్పోవడం స్థానిక టిడిపి వర్గాల్లో విషాదాన్ని నింపింది. వారి మరణ వార్త తెలిసిన వెంటనే టిడిపి డివిజన్ నాయకులు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మజ్జిగూడ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ "మజ్జి లక్ష్మణ్ గారు మంచి మనసున్న, అందరితో కలసిమెలిసి పనిచేసే సజ్జనులు. జీవితాంతం టిడిపి సిద్ధాంతాలపట్ల నిబద్ధతతో పని చేసిన నిజమైన కార్యకర్త. మన మధ్య లేకపోవడం



ఎంతో బాధాకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలి" అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సర్పంచ్ వండెడాబు లక్ష్మణ్, కోడా శివశంకర్, మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్‌రాయ్, టిడిపి నాయకులు కొండలరావు, రాంబాబు తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**సామాన్యుడి అస్త్రం జనగామ** మడికొండ శ్రీనివాసరావు ను ఆశీర్వదించి కడవేర్గు గ్రామాన్ని అభివృద్ధి బాటలు వేద్దాం ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేందర్ సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మడికొండ శ్రీనివాసరావును (ఫుట్ బాల్ గుర్తు) అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని గ్రామ ప్రజలను గోపి రజక కోరారు బుధవారం ప్రచారంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేందర్ పాల్గొని కడవేర్గు గ్రామ ప్రజలను ఉద్దేశించి గోపి రజక ప్రసంగిస్తూ మడికొండ శ్రీనివాసరావు గెలిస్తే గ్రామ ప్రజల భాగస్వామ్యంతో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు , దుర్గాదేవి దేవాలయంను మొదటి 6 నెలల్లో పూర్తి చేసి పండుగ నిర్వాహణ,గ్రామ మౌలిక సదుపాయాలు,వ్యవసాయం, సాగునీరు , వాటర్ ప్లాంట్ ఏర్పాటు, హెల్త్ క్యాంపులు, పాఠశాలలో మౌలిక సదుపాయాలు,విద్యా,ఉపాధి అవకాశాలకు కృషి చేస్తారని వారన్నారు. ప్రభుత్వ నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఇస్తానని, అర్హులైన వారికి పింఛన్లు,తెల్ల రేషన్ కార్డులు ఏర్పాటు చేస్తానని,యువతకు క్రీడా మైదానం ఏర్పాటు చేసి క్రీడల్లో పాల్గొనేలా యువతులను ప్రోత్సాహించేలా పాటుపడతారని వారన్నారు

## పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు డీసీపీ.




**సామాన్యుడి అస్త్రం జనగామ** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 11వ తారీకును జనగామ జిల్లా పరిధిలో జరిగే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా, పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా, పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్.ఎస్, సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు అనగా 10 తారీఖు ఉదయం 6 గంటల నుండి 11 తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జనగామ జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్ హెచ్చరించారు.

## గానుగుపహాడ్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**సామాన్యుడి అస్త్రం జనగామ** మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తు పై వేసి ఆశీర్వదించండి కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి తుపాకుల రాజేశ్వరి రాములు భారీ మెజారిటీతో గెలిపించండి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించడమే నా ప్రధాన లక్ష్యం. కొర్ర తండా నుండి రామస్వామి తండ వరకు విద్యుత్ స్తంభాలు మరియు వీధి లైట్లు ఏర్పాటుకు కృషి చేస్తాను. కొర్ర తండా నుండి రాజన్నగుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడతాను జండా బోడుగడ్డ నుండి పాత గ్రామపంచాయతీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడతాను గానుగుపహాడ్ గ్రామం నుండి బాషానగర్ వెళ్లే వాగుపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తాను. వడ్లు కొనుగోలు కేంద్రం వద్ద మంచినీరు ట్యాంక్ ఏర్పాటు కోసం కృషి చేస్తాను. కొర్ర తండాలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి కృషి చేస్తాను గ్రామంలోని నాలుగు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాను గ్రామంలో శుద్ధజలాల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తాను గ్రామంలో పాడైపోయిన పాత సీసీ రోడ్లను పునరుద్ధరిస్తాను.కోరారు

## బానోత్ మంజుల మదనలాల్ ను కలిసిన శ్రీరామగిరి సర్పంచ్ అభ్యర్థి



**సామాన్యుడి అస్త్రం ఖమ్మం :** ఏన్కూర్ మండలం శ్రీరామగిరి గ్రామపంచాయతీకి చెందిన టిడిపి బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జార సాంబయ్య బుధవారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మంజుల మదన్ లాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధి, స్థానిక సమస్యలు, రాబోయే ఎన్నికల అంశాలపై జార సాంబయ్య పలు విషయాలను నేతకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల అధ్యక్షులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, మల్లంపాటి హరి ప్రసాద్, మల్లంపాటి మాధవరావు, ఎడల్లా నరసింహారావు, గణేష్ బాబు, దుంపల మనోజ్, రైలు తదితరులు పాల్గొన్నారు.

## ధనకొండను మింగేస్తున్నారు

కొండల తవ్వి కోట్లు సంపాదిస్తున్నారు

రాత్రులు పగలు లారీలతో తరలింపు

కన్నెత్తి చూడని మైనింగ్ రెవెన్యూ శాఖ

విజయవాడ నుండి వచ్చి నల్లగొండలో మట్టి తవ్వకాలు

కూటమి ప్రభుత్వంపై పలు విమర్శలు

ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులలు మట్టి తరలింపులు కనబడతాలేదా

సీతానగరం నల్లగొండలో మట్టి తవ్వకాలు జోరు



**సామాన్యుడు అస్త్రం సీతానగరం.** సీతానగరం మండలం నల్లగొండలో పరిసరాల ప్రాంతాల్లో ఉన్న ధనకొండను అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా లారీలతో మట్టి తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా మట్టి తరలింపులు జరుగుతున్న కన్నెత్తి చూడని మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారులు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మట్టి తవ్వకాలు జరగడంతో కూటమి ప్రభుత్వం తీరును పరువురు బహిరంగనే విమర్శిస్తున్నారు

# గిరిజన ఉత్పత్తులపై ప్రాణాలిక రూపొందించాలి.

**లిఏజెన్సీ గిరిజన ప్రాంతంలో పండే దేశవాలి పసుపు పంటకు మంచి గిరాకీ**

**గిరిజన ఉత్పత్తులపై ఎఫ్ పి ఓస్ కు ప్రతి నెల వర్క్ షాప్ నిర్వహించాలి.**

**లిపాడేరు డివిజన్ ఎఫ్ పి ఓస్ తో సమీక్షా – జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఏ ఎస్ ఆర్ జిల్లా(పాడేరు )డిసెంబర్ :10 పాడేరు ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో పండే పంటకు ప్రణాళిక రూపొందించాలని, గిరిజన ఉత్పత్తులలో పోషకాలతో పాటు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్. ఏజెన్సీ గిరిజన ప్రాంతం అయినా అరకు కాఫీ పంటకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ఉందని, అలాగే ౹రియాలు, పసుపు పంటకు కూడా మంచి పేరుందని తెలిపారు. ప్రతినెల ఎఫ్ పి ఓస్ లకు ఆ య ప్రాంతంలో పండే పంటలపై శిక్షణలు డివిజనల్ వారీగా ఇచ్చే విధంగా చూడాలని, ఉత్పత్తులపై సరైన అవగాహన కల్పించి, ఆదర్శ రైతులకు వీలైనంత ఎక్కువ మంది గ్రూపులలో సభ్యులను చేర్చుకొని రైతులు పండించే పంటను ఎఫ్ పి ఓస్ లే కొనుగోలు చేయాలన్నారు. రైతులు దళారుల అమ్మడం వల్ల నష్టపోతున్నారన్నారు. రైతుల పండించిన పంటలను దలారులకు ఇవ్వకుండా ఎఫ్ పి ఓస్ ద్వారా రైతులకు తెలియజేయాలన్నారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు ఉత్పత్తి ఎక్కువగా అవుతుందో వాటికి తగినట్లుగా రైతులకు వాటి ధరలపై తెలియజేయాలన్నారు. కాఫీ , మిరియాలు కు గ్రేడింగ్ ప్రాసెసింగ్ యూనిట్లో లాగే పసుపు ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని, ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించిన సబ్సిడీలు పై రైతులకు వివరించాలని తెలిపారు. రైతులకు కావలసిన పనిముట్లు ప్రోసెసింగ్ యూనిట్ల కు సంబంధించిన వాటిపై బ్యాంకు రుణాల ద్వారా రుణాలు అందే విధంగా చూడాలన్నారు. పసుపు గ్రేడింగ్, ప్రాసెసింగ్ చేసి విక్రయించినట్లయితే మంచి లాభాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఏఏ డివిజన్లో ఎన్ని ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయో వాటిపై సమగ్ర నివేదికను వాటిపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి కె బాల కర్ణ, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆర్టికల్చర్ అధికారి రాజేష్, సతీష్, పాడేరు డివిజనల్ ఎఫ్ పి ఓస్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో భూగర్భ నీటి వనరులను ఆధ్యాత్మికత ధోరణిలో కాపాడుకోవాలి.

**సామాన్యుడి అస్త్రం న్యూస్ అల్లూరి జిల్లా** లిబోర్లను ఉపయోగించి సంవత్సరం పాటు పండించి పంటలకు భూగర్భ జలాలను పెంచే విధంగా ఇంకుడ గుంతల ద్వారా జలాలను పెంచాలి. –జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) డిసెంబర్ 10: మన పూర్వికులు ఆచరించిన ఆధ్యాత్మిక ధోరణి లో ప్రకృతిని పూజించి, ఇంకుడు గుంతలు చెరువులు ఏర్పాటు చేసి కాపాడటం వల్ల భూగర్భ జలాలను పెంపొందించి భవిష్యత్ తరాలకు నీటి వనరులు అందించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ కేంద్రీయ భూగర్భ జలమండలి దక్షిణ క్షేత్రం, హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగ కార్యాలయము విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో రైతులతో,ప్రజలతో చర్చాగోష్టి కార్యక్రమంలో అల్లూరు సీతారామరాజు జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధి,జల యాజమాన్య వనరుల మ్యాపింగ్ మరియు నిర్వహణపై ప్రత్యేక దృష్టి కార్యక్రమం ను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం నమోదు, భూగర్భ జలాలు అధికంగా ఉన్ననూ భూగర్భ జలాలను వినియోగించుకోవడంలో వెనుకబడి పోతున్నామని, దానిని అధిగమించి జిల్లాలోని గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు అందించే విధముగా జిల్లా భూగర్భ జల వనరుల శాఖ, ఆర్ బ్ల్యూఎస్, డ్వామా శాఖల సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. తూర్పు కనుమలు ప్రకృతి రమణీయతతో అలారారుతున్నాయని ఉత్తరాంధ్రలో కొన్ని వేల, లక్షల ఎకరాలకు సాగునీరు ఉత్తరాంధ్రలో కొన్ని వందల గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని లేని పక్షంలో ఆయా ప్రాంతాల్లో భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలోని 22 మండలాల్లో వర్షపాతం లోటు లేకున్నను నీటి నిల్వ, నీటి నాణ్యత, భవిష్యత్తులో ఎలా కాపాడుకోవాలని దానిపై జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రచిస్తుందన్నారు. జిల్లాలో గోదావరి,ఏలేరు, తాండవ శారద,గోస్థని మొదలగు నదులు ప్రవహిస్తున్నాయని వాటి ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెంచుతున్నామని దానితో పాటుగా జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు అందుబాటులో ఉన్నటువంటి నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లా భూగర్భంలో నైట్రైట్ , ఫ్లోరైడ్ నియంత్రణలోనే ఉన్నాయన్నారు. జిల్లాలో వర్షం పై ఆధారపడే పంటలు పండిస్తున్నామని సంవత్సరానికి ఒక పంట చేతికి వస్తుందని ఏడాదిలో రెండు మూడు పంటలు చేతికి వచ్చే విధముగా వ్యవసాయ బోర్లను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా భూగర్భ జల వనరులను సద్వినియోగం చేసుకునే వాళ్ళం ఎక్కువమంది రైతులు అవుతామని, భూగర్భ జలాలు కూడా పెరిగే దించవలసిన అవసరం ఉందన్నారు. నీటి వనరులు కింది భాగంలో ఆవాసాలు వ్యవసాయ భూములు పైన ఉండుట వలన నీటి ఎద్దడి ఏర్పడుతుందని దానిని అధిగమించుటకు నీటి ఊటలను కాపాడుకొని నిలువ చేసుకొని త్రాగునీటికి వ్యవసాయానికి ఉపయోగించుకోవాలన్నారు. నీటి యజమాన్య సంస్థ ద్వారా జిల్లాలో నీటి నిల్వకు 254 చెక్ డ్యామ్ లను నిర్మించడం జరిగిందని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి కుంటలను, పంట కుంటలను తవ్వించడం జరుగుతుందని, నీటి ఊటలను, బుగ్గలను కాపాడుకోవాలన్నారు. ఎక్కువ వర్షపాతం నమోదు, బలమైన ప్రకృతిని తయారు చేయడం, శక్తి వంతమైనటువంటి ప్రకృతి వనరులను కాపాడుటకు మానవ నిర్మిత నిర్మాణాలను సంరక్షించడం అధిక భూగర్భ జలం లభించే విధముగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి ఆరాధన ద్వారా నీటి వనరుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చాన్నారు. గ్రామ సభల తీర్మానాల ద్వారా నీటి వనరులను కాపాడాలన్నారు.కేంద్రీయ భూగర్భ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించడం ప్రజలతో చర్చ గోష్టి నిర్వహించడం తనకెంతో సంతృప్తి సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, హైదరాబాద్ ఎం. జ్యోతి కుమార్ వారు మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం లేని ఇటువంటి ప్రాంతంలో జీవించడం మీ అదృష్టమని, సైంటిఫిక్ గా పుస్తక రూపంలో ఉన్నటువంటి




సమాచారాన్ని ప్రాక్టికల్ గా దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్యక్రమాలు జరిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 8 శాతం భూగర్భ జలాలను వాడుతున్నారని అవకాశం మేరకే భూగర్భ జలాలను వినియోగించాలని లేనిపక్షంలో భూములు బీడుగా మారే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయానికి ఉపయోగించే బోర్లకు ఫ్లో మీటర్లను బిగించి మోతాదుకు మించి ఎంత వాడుతున్నారో పర్యవేక్షించాలన్నారు. అమెరికా ప్రతినిధి గోపాల్ వారు మాట్లాడుతూ నీటి నిల్వకు 20 వరకు పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ దామోదర్, శాస్త్రవేత్త, సిజిడబ్ల్యుబి, విశాఖపట్నం,ఆర్ నాగేశ్వరరావు డిప్యూటీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్ ఎమ్ ఐ సబ్ డివిజన్ పాడేరు, ఆర్ డబ్ల్యూఎస్, డ్వామా అధికారులు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భూగర్భ నీటి వనరులను ఆధ్యాత్మికత ధోరణిలో కాపాడుకోవాలి.

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** లిబోర్లను ఉపయోగించి సంవత్సరం పాటు పండించి పంటలకు భూగర్భ జలాలను పెంచే విధంగా ఇంకుడ గుంతల ద్వారా జలాలను పెంచాలి. –జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) డిసెంబర్ 10: మన పూర్వికులు ఆచరించిన ఆధ్యాత్మిక ధోరణి లో ప్రకృతిని పూజించి, ఇంకుడు గుంతలు చెరువులు ఏర్పాటు చేసి కాపాడటం వల్ల భూగర్భ జలాలను పెంపొందించి భవిష్యత్ తరాలకు నీటి వనరులు అందించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ కేంద్రీయ భూగర్భ జలమండలి దక్షిణ క్షేత్రం, హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగ కార్యాలయము విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో రైతులతో,ప్రజలతో చర్చాగోష్టి కార్యక్రమంలో అల్లూరు సీతారామరాజు జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధి,జల యాజమాన్య వనరుల మ్యాపింగ్ మరియు నిర్వహణపై ప్రత్యేక దృష్టి కార్యక్రమం ను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం నమోదు, భూగర్భ జలాలు అధికంగా ఉన్ననూ భూగర్భ జలాలను వినియోగించుకోవడంలో వెనుకబడి పోతున్నామని, దానిని అధిగమించి జిల్లాలోని గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు అందించే విధముగా జిల్లా భూగర్భ జల వనరుల శాఖ, ఆర్ బ్ల్యూఎస్, డ్వామా శాఖల సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. తూర్పు కనుమలు ప్రకృతి రమణీయతతో అలారారుతున్నాయని ఉత్తరాంధ్రలో కొన్ని వేల, లక్షల ఎకరాలకు సాగునీరు ఉత్తరాంధ్రలో కొన్ని వందల గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని లేని పక్షంలో ఆయా ప్రాంతాల్లో భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలోని 22 మండలాల్లో వర్షపాతం లోటు లేకున్నను నీటి నిల్వ, నీటి నాణ్యత, భవిష్యత్తులో ఎలా కాపాడుకోవాలని దానిపై జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రచిస్తుందన్నారు. జిల్లాలో గోదావరి,ఏలేరు, తాండవ శారద,గోస్థని మొదలగు నదులు ప్రవహిస్తున్నాయని వాటి ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెంచుతున్నామని దానితో పాటుగా జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు అందుబాటులో ఉన్నటువంటి నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లా భూగర్భంలో నైట్రైట్ , ఫ్లోరైడ్ నియంత్రణలోనే ఉన్నాయన్నారు. జిల్లాలో వర్షం పై ఆధారపడే పంటలు పండిస్తున్నామని సంవత్సరానికి ఒక పంట చేతికి వస్తుందని ఏడాదిలో రెండు మూడు పంటలు చేతికి వచ్చే విధముగా వ్యవసాయ బోర్లను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా భూగర్భ జల వనరులను సద్వినియోగం చేసుకునే వాళ్ళం ఎక్కువమంది రైతులు అవుతామని, భూగర్భ జలాలు కూడా పెరిగే దించవలసిన అవసరం ఉందన్నారు. నీటి వనరులు కింది భాగంలో ఆవాసాలు వ్యవసాయ భూములు పైన ఉండుట వలన నీటి ఎద్దడి ఏర్పడుతుందని దానిని అధిగమించుటకు నీటి ఊటలను కాపాడుకొని నిలువ చేసుకొని త్రాగునీటికి వ్యవసాయానికి ఉపయోగించుకోవాలన్నారు. నీటి యజమాన్య సంస్థ ద్వారా జిల్లాలో నీటి నిల్వకు 254 చెక్ డ్యామ్ లను నిర్మించడం జరిగిందని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి కుంటలను, పంట కుంటలను తవ్వించడం జరుగుతుందని, నీటి ఊటలను, బుగ్గలను కాపాడుకోవాలన్నారు. ఎక్కువ వర్షపాతం నమోదు, బలమైన ప్రకృతిని తయారు చేయడం, శక్తి వంతమైనటువంటి ప్రకృతి వనరులను కాపాడుటకు మానవ నిర్మిత నిర్మాణాలను సంరక్షించడం అధిక భూగర్భ జలం లభించే విధముగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి ఆరాధన ద్వారా నీటి వనరుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చాన్నారు. గ్రామ సభల తీర్మానాల ద్వారా నీటి వనరులను కాపాడాలన్నారు.కేంద్రీయ భూగర్భ జలమండలి దక్షిణ క్షేత్రం హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించడం ప్రజలతో చర్చ గోష్టి



నిర్వహించడం తనకెంతో సంతృప్తి సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, హైదరాబాద్ ఎం. జ్యోతి కుమార్ వారు మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం లేని ఇటువంటి ప్రాంతంలో జీవించడం మీ అదృష్టమని, సైంటిఫిక్ గా పుస్తక రూపంలో ఉన్నటువంటి సమాచారాన్ని ప్రాక్టికల్ గా దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్యక్రమాలు జరిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 8 శాతం భూగర్భ జలాలను వాడుతున్నారని అవకాశం మేరకే భూగర్భ జలాలను వినియోగించాలని లేనిపక్షంలో భూములు బీడుగా మారే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయానికి ఉపయోగించే బోర్లకు ఫ్లో మీటర్లను బిగించి మోతాదుకు మించి ఎంత వాడుతున్నారో పర్యవేక్షించాలన్నారు. అమెరికా ప్రతినిధి గోపాల్ వారు మాట్లాడుతూ నీటి నిల్వకు 20 వరకు పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ దామోదర్, శాస్త్రవేత్త, సిజిడబ్ల్యుబి, విశాఖపట్నం,ఆర్ నాగేశ్వరరావు డిప్యూటీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్ ఎమ్ ఐ సబ్ డివిజన్ పాడేరు, ఆర్ డబ్ల్యూఎస్, డ్వామా అధికారులు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో సర్పంచులకు ప్రతిష్ఠ పంచాయతీలకు సాధికారత

**జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య విమర్శలు**



**సామాన్యుడి అస్త్రం న్యూస్ అల్లూరి జిల్లా** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య ఒక పత్రిక ప్రకటనలో మాజీ ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో గ్రామ పంచాయతీలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన ఆరోపించారు. "గ్రామ పంచాయతీలకు నిధులు లేకుండా చేశారనే కాదు విధులు కూడా లేకుండా చేశారు. బ్లీచింగ్ పొడి వేసే స్థాయిలో కూడా సర్పంచ్‌లను దిక్కులేని పరిస్థితికి నెట్టేశారు. కేంద్ర ప్రభుత్వం పంపిన గ్రాంటులు కూడా గ్రామాల వరకూ రాలేదు. మొత్తం పంచాయతీ వ్యవస్థనే నిర్వీర్యం చేశారు" అని గంగులయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని ఆయన తెలిపారు. "కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే పంచాయతీలకు మళ్లీ శక్తి, సాధికారత లభించింది. సర్పంచ్‌లకు గౌరవం పెరిగేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాబోయే జెండా వేడుకలకుఆగస్టు 16, జనవరి 26సర్పంచ్ జెండా పండుగ నిర్వహణ కోసం ప్రభుత్వం గణనీయంగా నిధులు పెంచింది" అని అన్నారు. గ్రామ అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయాలకు ప్రజలు, పంచాయతీ ప్రతినిధులు అభినందనలు తెలియజేయాలని గంగులయ్య పిలుపునిచ్చారు.

## జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం .

**లివిభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ రోస్టర్ ఖాళీలకు శాఖల వారీగా సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి పంపి నోటిఫికేషన్లు విడుదల చేయాలి**

**లివిభిన్న ప్రతిభావంతులు నైపుణ్యాలను పెంచుకొని సమాజంలో ఉన్న భృతి అవకాశాలను అందుపుచ్చుకోవాలి**

**–జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) డిసెంబర్ 10: ఏ విషయంలోనైనా విభిన్న ప్రతిభావంతులు, దివ్యంగులను చిన్నచూపు చూడరాదని, అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం పాడేరు కాఫీ హౌసింగ్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు నిర్దేశించిన ఉద్యోగాలను అన్ని డిపార్ట్మెంట్ నుండి వెరిఫికేషన్ కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి పంపి అనుమతులు పొంది పోస్టులు వారీగా నోటిఫికేషన్ విడుదల చేయవలసిందిగా ఆదేశించామన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా వారికి ప్రభుత్వం నుండి రాయితీతో కూడిన రుణాలను మంజూరు చేయవలసిందిగా కోరారు. పెన్షన్ తీసుకున్న వారి సమాచారంతో పాటు జిల్లాలో మొత్తం దివ్యాంగులు వివరాలు సేకరించాలని అధికారులకు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలిచిన అభ్యర్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులకు మెమొంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. కవిత, రెడ్ క్రాస్ ప్రతినిధులు జయ మరియు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీరామ్ పడాల్, తదితరులు పాల్గొన్నారు.

## 25 లక్షల స్కామ్ చేసారని రుజువు చేయక పోతే

**కోటి రూపాయలకు పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక. ..**

**తప్పుడు ఆరోపణలు చేసిన వారు సమాదానం చెప్పాలని ఆలయ కమిటి షోకాజ్ నోటీసులు .**




అస్త్రం, మియాపూర్ : మియాపూర్ లోని బస్ బాడీ వద్ద గల కాళీ మాత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు అవకతవకలకు పాల్పడుతున్నాడని తప్పుడు ప్రచారం చేస్తున్న టి. సంతోష్ రెడ్డి, మాజీ పూజారి బి. సందీప్, జి. శ్రావణ్ కుమార్, గోపాల్, సాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు శ్రీ కనకదుర్గమ్మ కాళీ మాత టెంపుల్ కమిటీ అధ్యక్షులు ఆర్. క్రిష్ణ గౌడ్, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల. ఏకాంత్ గౌడ్ తెలిపారు. బుధవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము ఆర్. కృష్ణ గౌడ్ కమిటీ అధ్యక్షుడు గా ఉన్నారని, మేము ఆలయానికి సంబంధించిన అన్ని లావాదేవీలు చట్టబద్ధంగానే చేశామని తెలిపారు. పాత కమిటీ లో ఉన్న సభ్యులు భక్తులు ఇచ్చిన విరాళాలను పక్కదారి పట్టించిందనీ, ఓ భక్తుడు అందజేసిన వెండి కోరటం సందీప్ అనే పూజారి ఇంట్లో పెట్టుకున్నాడని అతనే ఒప్పుకున్నట్లు తెలిపారు. ఆలయాకమిటీ సభ్యుడు శ్రావణ్ కుమార్ 14 లక్షలకు సంబంధించి లెక్కలు చూపాలని, కమిటీలో లేనీ కేసులు ఉన్న సాయి గోపాల్, అనే వ్యక్తి నీ ఆలయ%శీ% లోకి ఎలా రానిచ్చారనీ ప్రశ్నించారు. వాళ్ళు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పకపోతే కోటి రూపాయల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే వారి పై సైబరాబాద్ సీపీ, సి ఐ లకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. నిన్న మంగళవారం కూడా కాళిమాత ఆలయంలోని పవిత్రమైన హెూమగుండంలో వండిన మేక మాంసాన్ని వేశారని, ఇలా ఇదివరకు చేస్తేనే వాళ్ళ ప్రవర్తన పై అనేక పిర్యాదు వస్తేనే ఆలయం నుండి తొలిగించగా ఆలయ పూజారి సందీప్ తన జీవనాధారం పోయిందనీ, తనని పూజారిగా పెట్టుకోవాలని కోర్టుకు వెళ్లాడని పై కోర్టు కొట్టేస్తే కింది కోర్టు కు వెళ్లాలని తెలిపారు. ఇపుడు ఆలయానికి సంబంధించిన నగలు, డబ్బులు బ్యాంక్ అకౌంట్ తీసి అందులో భద్రపరిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ పాపి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టి.రామచందర్, పూజారి మనోజ్ కుమార్ పాఠక్, కమిటీ సభ్యులు రేఖా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు పండుగ సాయన్న వర్ధంతి

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్:** అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నివాళులు హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన వీరుడు, ప్రజా పోరాట యోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ, ఎస్సీ, మైనార్టీ వర్గాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే స్థానిక ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, రాజకీయ నాయకులు వరుసగా హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ నిజాం పాలనా కాలంలో ప్రజలపై జరుగుతున్న దమనకాండకు, బడుగు బలహీన వర్గాల హక్కుల దోపిడీకి గళమెత్తిన తొలి బడుగు నాయకులలో ఒకరని గుర్తుచేశారు. 1860 ప్రాంతం నుండి 19వ శతాబ్దం వరకూ ఆపన్నహస్తంగా నిలిచి, జమీందారీ వ్యవస్థ అణచివేతను ఎదిరిస్తూ ప్రజా హక్కుల కోసం అమితాసక్తితో పోరాడారని తెలిపారు. అప్పటి అధికార వర్గాల నియంతృత్వం, దేశముకుల దోపిడీ విధానాలు సామాన్యుల జీవితాలను దెబ్బతీస్తున్న వేళ పండుగ సాయన్న ప్రజల భద్రత కోసం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా పోరుబాట పట్టారని నాయకులు పేర్కొన్నారు. బహుజన సమాజం అభ్యున్నతికి, సామాజిక న్యాయ రక్షణకు ఆయన చేసిన త్యాగాలు నేటికీ యువతకు స్ఫూర్తిదాయకమని భావించారు. ఈ సందర్భంగా నాయకులు పండుగ సాయన్న సేవలను



ప్రజలకు మరింతగా చేర్చేందుకు, ఆయన పోరాట స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# సిపిఎం పార్టీ పైన అనుచిత వాక్యాలు చేసిన కడియం శ్రీహరి ఎమ్మెల్యే బెశరత్ గా సిపిఎం పార్టీకి పార్టీ శ్రేణులకు క్షమాపణ చెప్పాలి

**సామాన్యుడి అస్త్రం జనగామ** లింగాల గణపురం సిపిఎం మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ పై బిఆర్ఎస్ గుండాలు ఇంటి పైకి వచ్చి దాడికి ప్రయత్నించిన వారిని అరెస్టు చేయాలి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ జనగామ జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ సోమవారం చిల్పూర్ మండలంకిష్టాజిగుడంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సిపిఎం పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బెశరత్తుగా సిపిఎం పార్టీ కి మరియు పార్టీ శ్రేణులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు కడియం శ్రీహరి మొదటగా టిడిపి లో ఉండి టిఆర్ఎస్ కు పోయి టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిపార్టీ లుమారుస్తూ కడియం శ్రీహరి సిపిఎం పార్టీ ఓటుతో గెలిచి సిపిఎం ను విమర్శించడం సరియైన పద్ధతి కాదన్నాకాదన్నారు సీనియర్ రాజకీయ వేత్తగా ఉండి తన స్థాయిని మర్చిపోయి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే విప్లవ పార్టీని కార్యకర్తలపై ఇష్టం వచ్చినట్లు విమర్శించడం సరైంది కాదన్నారు. అధికారం శాశ్వతం కాదని గౌరవాన్ని కాపాడుకునే విధంగా భాష ఉండాలని అదేవిధంగాగౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు తన రాజకీయ జీవితం ఎదుగుదలలో సిపిఎం పార్టీ సహకారం ఉందని అన్నారు అది మరిచిపోయి సిపిఎం పార్టీ కార్యకర్తలను గ్రామపంచాయతీ ఎన్నికల్లో కించ పరిచే విధంగా మాట్లాడడంమానుకోవాలని అన్నారు. అదేవిధంగా లింగాల గణపురం మండలం సిపిఎం మండల కార్యదర్శి కుటుంబంపై దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలను శిక్షించాలి లింగాల గణపురం మండలం సిరిపురం గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి పైకి వచ్చి కుటుంబంపై దాడి చేసిన టిఆర్ఎస్ గుండాలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నీవు కాంగ్రెస్కు ఎందుకు మద్దతు ఇస్తున్నావని బూతులు తిడుతూ అతని భార్య ఉపేంద్ర పై దాడి కి ప్రయత్నించిన కళ్యాణ్ సంజీవ చిటకూరు మల్లేష్ చిటకూ రూఅశ్విని బండ అశోక్ బర్ల ఐలయ్య తోపాటు కొంతమంది వచ్చి దాడి చేయడం సరైనది కాదన్నారు ప్రజాస్వామ్య దేశంలో ఎవరు ఎవరికైనా సపోర్ట్ చేసే అవకాశం ఆ పార్టీకి ఉంటుందన్నారు. టిఆర్ఎస్ పార్టీఓడిపోతామని భయంతో మండల కార్యదర్శి పై కుటుంబంపై దాడి చేయడంతో మండల కార్యదర్శి భార్య అయినా బొడ్డు ఉపేంద్ర మునుస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగిందన్నారు ఆత్మహత్య యత్నం చేసుకున్న ఉపేంద్రను బుధవారం రోజున జనగామ జిల్లా ఆసుపత్రిలో పరామర్శించడం జరిగింది దాడి చేసిన వారిపై పిటిషన్ ఇచ్చిన లింగాల గణపురం ఎస్సై వారిపై కేసు నమోదు చేయకుండా టిఆర్ఎస్ కు సహకరించే ప్రయత్నం చేస్తున్నాడు ఎస్సైనివెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ సిపిఎం నాయకులపై కార్యకర్తలపై దాడి చేస్తే సిపిఎం చూస్తూ ఊరుకోదని జిల్లా పోలీస్ అధికారులు జిల్లా ఎన్నికల







అధికారి వెంటనే చర్యలు తీసుకొని దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తారని హెచ్చరించారు. సిపిఎంపై దాడి చేసి అణిచివేయాలని చూసిన ఎంతోమంది కాలగర్భంలో కలిసిపోయారని హెచ్చరించారు. సిపిఎం ఎర్రజెండా దోపిడీ ఉన్నంతకాలం ముందుకే పోతాయి తప్ప వెనుకడుగు వేయదన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇ. అహల్య సాంబరాజు యాదగిరి బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పుత్కనూరి ఉపేందర్ లింగాల గణపురం మండల కార్యదర్శి రోడ్డు కరుణాకర్ పురం గ్రామ కార్యదర్శి కృష్ణమూర్తి గ్రామ నాయకులు బంద్రుచిన్న ఎట్టయ్య దుర్గి బాబు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ అమ్మ క్యాంటీన్

**సామాన్యుడి అస్త్రం జనగామ** నేహా సుల్తాన్ పుట్టినరోజు సందర్భంగా భర్త మహబూబ్ టైర్స్ యజమాని అహ్మద్ ఖాన్ జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించి ఘనంగా నేహా సుల్తానా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా ఆదర్శమని నిరంతరం ప్రతిరోజు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మరియు టీం ను అభినందించారు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న శ్రీ శ్రీమతి నిహాసుల్తాన్ అహ్మద్ ఖాన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీం ప్రతి ఒక్కరూ ప్రజలు



యువత మేమి పుట్టినరోజు వేడుకల సందర్భంగా నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవాలని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మీ గ్రామస్థాయి పట్టణ స్థాయిలో ప్రజలు యువత సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు



యువతకు పిలుపునిచ్చారు అన్నదాత సుఖీభవ ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడా రవి, సల్ల మహేష్, పండుగ నరేష్ ,తుంగ సతీష్, బింగి నరసింహులు, గోల్కొండ శ్రీను, గుండుగంటి నర్సింగరావు, ఎండి అప్రోచ్, ఎండి యాకుబ్, పల్లె హరీష్, కొయ్యడ విశ్వ, తదితరులు పాల్గొన్నారు

# సాయి ఎక్సలెంట్ పాఠశాల 28వ వార్షికోత్సవం

**సామాన్యుడు అస్త్రం :** జూలూరుపాడు మండలంలోని గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ప్రైవేటు విద్యను అందించేందుకు సాయి ఎక్సలెంట్ పాఠశాల కృషి చేస్తుందని ఆర్ %ఒ% బి సూపర్టెండెంట్ గొల్లమందల రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాల 28 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఆదాయ సంపాదన కోసం కార్పొరేట్ పాఠశాలను నెలకొల్పుతున్న ఈ రోజుల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని రమేష్ బాబు అభినందించారు. అదేవిదంగా గత ఏడాది విద్యా సంవత్సరంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 10 నవోదయ సీట్లు, 70 గురుకుల సీట్లు సాధించడం కూడా చాలా సంతోషమన్నారు. పాఠశాల విద్యార్థులు ఇంకా ముమ్ముందు మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు మరియు మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. అనంతరం ప్రిన్సిపల్ శారదా దేవి మాట్లాడుతూ పల్లెలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సదుద్దేశంతో 2026 -2027 విద్యా సంవత్సరానికి ముందుకు అడుగులు వేసేదానిలో భాగంగా డిజిటల్ క్లాసులను కార్పొరేట్ లీడ్ అనే సంస్థ తో ఒప్పందం చేసుకొని నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శారదాదేవి, ప్రైవేట్ పాఠశాలల కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ బండి లక్ష్మణ్ మరియు ఖమ్మం భవిష్య కళాశాల కరస్పాండెంట్ రామ్ రెడ్డి, డైరెక్టర్ బండి శ్రీలత, ప్రిన్సిపాల్ లత, లీడ్ మోటివేషన్ స్పీకర్ కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు





హుస్సేన్, శివకుమారి, కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు అనిత, అశోక్, నవీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, విజయ, ఉదయభాను, పావని, సరిత, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, పద్మ, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, నవ్య, శిరీష, రిచిత, గంగయ్య, అరుణ, ప్రవలిక, రమాదేవి, శాంతమ్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బోగంపాడు సర్పంచ్‌ను బీజేపీ నాయకుల సన్మానం



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** గ్రామ సర్పంచ్‌గా అలేటి నిర్మల ఏకగ్రీవ విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇల్లందకుంట మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, మండల బీజేపీ నాయకుడు అలేటి రఘుపతి రెడ్డి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ "మండలంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఏకగ్రీవంగా గెలవడం సంతోషకరం. రాబోయే రోజుల్లో మండలంలోని మరిన్ని స్థానాల్లో కూడా కమలం పువ్వు వికసిస్తుందనే నమ్మకం ఉంది" అన్నారు. అదే విధంగా "సర్పంచ్ అలేటి నిర్మల రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర బీజేపీ నాయకుల సహకారంతో కేంద్ర నిధులు తెప్పించి బోగంపాడు గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో కుంట రవీందర్ రెడ్డి, జగన్ రెడ్డి, సామ జైపాల్ రెడ్డి, నర్ర భూం రెడ్డి, శీలం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో బీజేపీకి షాక్



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుడు యాదగిరి కార్యకర్తల బీఆర్ఎస్ చేరిక వీణవంక మండలంలో బీజేపీకి పెద్ద దెబ్బ తగిలింది. మండల కేంద్రంలో బిజెపి బూత్ అధ్యక్షుడు యాదగిరి, పలువురు బిజెపి కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి చేరికలను ఆహ్వానిస్తూ పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు చేస్తున్న కృషి అభినందనీయం. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గారి ఆలోచనలు మమ్మల్ని ఆకర్షించాయి. నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావడం కోసం బీఆర్ఎస్‌లో చేరుతున్నాం" అని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో కౌశిక్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ ప్రజలకు మరింత సేవలు అందించడానికి కృషి చేస్తామని కూడా చెప్పారు. వీణవంక మండలంలో ఈ చేరికలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

## నడుస్తున్న ఎన్నికల్లో జాగృతి స్వచ్ఛ ఓటే నిజమైన శక్తి

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట** :ఌప్రజల్లో అవగాహన పెంచుతున్న గుత్తికొండ రాంబాబు "మన ఊరు అభివృద్ధి మన బాధ్యత, మన భవిష్యత్తు" ఇల్లందకుంట మండలంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో విశేషమైన జాగృతి కనిపిస్తోంది. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం సరైన వ్యక్తిని ఎన్నుకోవాలంటే ప్రతి ఓటు విలువైనదని గ్రామస్థులు ఒకరికి ఒకరు సూచిస్తున్నారు. ఎన్నికల వేళలో కొన్ని



రాజకీయ పార్టీలు ప్రలోభాలు, డబ్బు మద్యం ప్రభావంతో ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు మాట్లాడుకుంటూ, ఇలాంటి ఆకర్షణలకు లోనైతే భవిష్యత్తులో నాయకులను ప్రశ్నించే హక్కు నష్టపోతామని ప్రజలు అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో యువత, మహిళలు, పెద్దలు కలిసి అవగాహన సమావేశాలు, ఇంటింటికీ వెళ్లి స్వచ్ఛ ఓటు గురించి ప్రచారం చేపడుతున్నారు. స్థానికులు మాట్లాడుతూ "నాయకుడు పనితీరు చూపాలంటే ముందుగా మనం మంచి నిర్ణయం తీసుకోవాలి. బంధుత్వాలు, స్నేహాలు, పార్టీల ప్రలోభాలు పక్కన పెట్టి నిజాయితీ, అభివృద్ధి పట్ల కట్టుబాటు ఉన్న వారినే ఎన్నిక చేయాలి" అని పేర్కొన్నారు. "మన ఊరు ఎలా ఉండాలి? మన పిల్లల భవిష్యత్తు ఎలా ఉండాలి?" అనే ప్రశ్నను ముందు పెట్టుకుని ఓటు వేస్తేనే గ్రామానికి నిజమైన అభివృద్ధి వస్తుందని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## బండి అడ్డం తీయామంటే దాడి చేశారు

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణం 5 ఇంక్లైన్ పరుశురాం నగర్ సిక్కు వాడ కి చెందిన న్యాల సింగ్ ,పండు,దీపు సింగ్ ,ముగ్గురు వ్యక్తులు విఠల్ నగర్ చెందిన రామగిరి క్రాంతి బైక్ మీద 5 ఇంక్లైన్ లో ఓ మద్యం షాపుకి వచ్చాడు అప్పుడికే అక్కడ హరి నాథ్ తో గొడవపడుతున్న సమయం లో అక్కడ ఉన్న పండు ,న్యాల సింగ్, దీపు సింగ్ ముగ్గురు వ్యక్తులు బైక్ అడ్డుగా పెట్టీ షాప్ కి వచ్చిన వ్యక్తి బైక్ తియ్యుమని రామగిరి క్రాంతి కోరగా బండి ఎందుకు తియ్యాలి అని గొడవకు పడ్డాడు నువ్వు ఎవరి తో అయిన చెప్పు అని నువ్వు ఎవరు నన్ను బండి తియ్యమనడానికి నువ్వు ఎవరు అని అనంతరం క్రాంతి అనే వ్యక్తి పైన అతని దగ్గర ఉన్న కడెం తో మరుణ ఆయుధాల తో తీవ్రంగా దాడి చేసి గాయపరిచాడు క్రాంతి అదే స్థలం లో ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు వెంటనే స్థానికులు గమనించి గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు అనంతరం బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు





## మలయాళంలో దుమ్మురేపుతున్న మమ్ముట్టి 'కళంకావల్'.. 4 రోజుల్లోనే రూ.50 కోట్ల కలెక్షన్స్

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన తాజా చిత్రం 'కళంకావల్' కేరళ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. ఈ సినిమాకు జితిన్ జోస్ దర్శకత్వం వహించగా.. మమ్ముట్టి ఇందులో ప్రతినాయకుడి పాత్రలో నటించగా.. జైలర్ ఫేం వినాయకన్ కథానాయకుడిగా నటించాడు. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే రూ.50 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో మమ్ముట్టి సైకో పాత్రలో కనిపించగా.. మమ్ముక్క నటన హైలైట్ అని ప్రేక్షకులు కామెంట్లు పెడుతున్నారు. ఈ వీకెండ్ పెద్ద సినిమాలేవి బాక్సాఫీస్ వద్ద లేకపోవడంతో ఈ చిత్రం మంచి కలెక్షన్లు రాబడుతుందని సమాచారం.




## హీరోగా టాలీవుడ్ కమెడియన్.. హీరోయిన్‌గా ఏకంగా మిస్ యూనివర్స్..!

తన కామెడీ టైమింగ్‌తో తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తోన్న కమెడియన్ సత్య. బ్రహ్మానందం, అలీ తర్వాత టాలీవుడ్‌కు దొరికిన ఆణిముత్యం ఆయనే. ప్రస్తుతం కమెడియన్‌గా ఫుల్ స్వింగ్‌లో ఉన్న సత్య.. ఇప్పుడు ఏకంగా హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. సత్య నటిస్తోన్న తాజా చిత్రం జెట్లీ. ఇటీవలే ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి రితేశ్ రానా దర్శకత్వం వహించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన హీరోయిన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఇవాళ రియా సింగా పుట్టినరోజు కావడంతో విషెస్ చెబుతూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ మూవీతోనే రియా టాలీవుడ్‌కు పరిచయమవుతోంది. రియా సింగా మిస్ యూనివర్స్ ఇండియా-2024 టైటిల్ విన్నర్ కావడం విశేషం. కమెడియన్ సత్య సరసన ఏకంగా మిస్ యూనివర్స్ హీరోయిన్‌గా కనిపించడంపై టాలీవుడ్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. కాగా.. జైపూర్‌కు చెందిన రియా సింగా గతేడాది మిస్ యూనివర్స్ ఇండియా 2024 టైటిల్‌ను గెలుచుకుంది. అంతేకాకుండా 2024 నవంబర్ 16న మెక్సికోలో జరిగిన మిస్ యూనివర్స్ 2024 పోటీలో ఆమె భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె టాప్ 30 సెమీ-ఫైనలిస్టులలో ఒకరిగా నిలిచింది. మిస్ యూనివర్స్ ఇండియా కంటే ముందు.. ఆమె మిస్ టీన్ ఎర్త్ 2023 టైటిల్‌ను కూడా గెలుచుకుంది.

### హిట్ 4 ఎప్పుడు.. కార్తీ ప్రశ్నకు డైరెక్టర్ శైలేష్ కొలను ఏం చెప్పాడంటే..?

తమిళంతోపాటు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ కార్తీ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వా వాతియార్ నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఉప్పెన ఫేం కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబర్ 12న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రమోషనల్ ఈవెంట్‌లో కార్తీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈవెంట్‌కు వచ్చిన హిట్ ఫ్రాంచైజీ డైరెక్టర్ శైలేష్ కొలనును హిట్ 4 ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందని అడిగాడు కార్తీ. దీనికి శైలేష్ కొలను (నవ్వుతూ) స్పందిస్తూ.. నేను ఇంకా స్క్రిప్ట్‌పై పనిచేస్తున్నా. కథ పూర్తి చేసేందుకు మరికొంత సమయం కావాలన్నాడు.




## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో 2వ స్థానానికి విరాట్..

# ఆధిపత్యం కొనసాగించిన రోహిత్!

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఆధిపత్యం కొనసాగించారు. ఐసీసీ బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లి రెండో స్థానానికి చేరుకున్నారు. ఇప్పటికే నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతున్న రోహిత్ శర్మ.. తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో విరాట్ కోహ్లి అదుతేంగా బ్యాటింగ్ చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. దాంతో రన్ మిషన్ ర్యాంకు గణనీయంగా మెరుగుపడింది. ప్రస్తుతం నెంబర్ వన్ ప్లేస్‌ను చేరుకునేందుకు విరాట్ కోహ్లి.. అగ్రస్థానానికి చేరుకునేందుకు కేవలం ఎనిమిది రేటింగ్ పాయింట్ల దూరంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచుల్లో 302 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నది. సిరీస్‌లోని చివరి వన్డేలో కోహ్లి అజేయంగా 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని రెండో ప్లేస్‌కు చేరుకున్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డేల్లో స్థిరంగా రాణిస్తూ తన నెంబర్ వన్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో 146 పరుగులు చేశాడు. కోహ్లి, రోహిత్ ఇద్దరు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-2 ప్లేసుల్లో నిలిచారు. టీమిండియా కెప్టెన్ శుభమన్ గిల్ ఐదో స్థానంలో ఉన్నాడు. మరో బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఒక ర్యాంకు దిగజారి 10వ స్థానానికి చేరుకున్నాడు. కేఎల్ రాహుల్ రెండు స్థానాలను మెరుగుపరుచుకొని 12వ ప్లేస్‌కు చేరాడు. ఇక బౌలింగ్ ర్యాంకుల్లో కుల్దీప్ యాదవ్ మూడు ర్యాంకులు మెరుగుపరుచుకొని మూడోస్థానంలో నిలిచాడు. టెస్ట్ ర్యాంకుల్లో



టీమిండియా బ్యాట్స్‌మెన్ యశస్వీ జైస్వాల్ మాత్రమే ఎనిమిది స్థానంలో నిలువగా.. కెప్టెన్ శుభమన్ గిల్ 11వ స్థానం, రిషబ్ పంత్ 13వ స్థానాలకు చేరుకున్నారు. టెస్ట్ బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ ప్లేస్‌ని నిలబెట్టుకున్నాడు. ఆ తర్వాత మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ ఒక్కో స్థానాన్ని మెరుగుపరుచుకొని వరుసగా 12వ, 13వ, 14వ స్థానాల్లో నిలిచారు. అదే సమయంలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు క్వింటన్ డి కాక్, ఐడెన్ మార్క్‌రమ్, టెంబా బావుమా సైతం తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. అదే సమయంలో యాషెస్‌లో రెండు మ్యాచ్‌ల్లో 18 వికెట్లు తీసిన ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడోస్థానానికి ఎగబాకాడు. పేలవమైన బ్యాటింగ్ కారణంగా హ్యారీ బ్రూక్ నాల్గో ప్లేస్‌కు పడిపోయాడు. కేన్ విలియమ్సన్, స్టీవ్ స్మిత్ ఒక్కొక్క స్థానం మెరుగుపరుచుకున్నారు.

### అందువల్లే నేను తిరిగి మైదానంలో అడుగు పెట్టగలిగాను: హార్దిక్ పాండ్య



ఇంటర్నెట్ డెస్క్: సానుకూల దృక్పథమే తనను తిరిగి మైదానంలో అడుగుపెట్టేలా చేసిందని టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య అన్నాడు. దీనివల్లే గాయం తర్వాత తాను మరింత దృఢంగా పునరాగమనం చేశానని అతడు వివరించాడు. ఆసియా కప్ సందర్భంగా గాయపడిన హార్దిక్ దాదాపు రెండు నెలల తర్వాత కటక్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టీ20లో కనిపించాడు. ఇటు బ్యాట్‌తోనూ, అటు బంతితోనూ రాణించాడు. ముఖ్యంగా బ్యాటింగ్‌లో ధనాధన్ ఇన్నింగ్స్‌తో టీమ్‌ఇండియా నిరీ?త 20 ఓవర్లలో 175 పరుగులు చేయడంలో తనవంతు పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో అతడు 28 బంతుల్లో 59లి పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. బౌలింగ్‌లో రెండు ఓవర్లు వేసి 16 పరుగులిచ్చి ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. టీమ్‌ఇండియా ఈ మ్యాచ్‌లో 101 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 'గాయం తర్వాత నేను మరింత దృఢంగా, మిన్నగా తిరిగి వచ్చాను. గాయాలు మనల్ని మానసికంగా పరీక్షిస్తాయి. స్ట్రాంగ్‌గా నిలబడటం వల్లే నాలో మరింత ఆత్మవిశ్వాసం పెరిగింది. నా మీద నాకు చాలా నమ్మకం ఉంది. నిజానికి మనల్ని మనం కచ్చితంగా నమ్మాలి. మనమీద మనకే విశ్వాసం లేనప్పుడు ఇతరులు మనల్ని ఎలా నమ్ముతారు' అని హార్దిక్ పాండ్య అన్నాడు. 'అలాగే మైదానంలోకి దిగిన తర్వాత ప్రతి క్షణం.. ఆటను ఆస్వాదించాలనుకుంటున్నా. జనాన్ని ఆకట్టుకునేలా ఆడాలనుకోవడమే నాకు అసలైన ప్రేరణ.

## స్పోర్ట్స్

## దినేశ్ కార్తీక్‌కు మరో కీలక పదవి



టీమిండియా మాజీ వికెట్‌కీపర్ బ్యాటర్ దినేశ్ కార్తీక్‌కు మరో కీలక పదవి దక్కింది. ద హండ్రెడ్ లీగ్ 2026 సీజన్ కోసం పురుషుల లండన్ స్పిరిట్ ఫ్రాంచైజీకి బ్యాటింగ్ కోచ్ మరియు మెంటర్‌గా ఎంపికయ్యాడు. హండ్రెడ్ లీగ్‌లో డీకే ఏ ఫ్రాంచైజీతో అయిన పని చేయడం (కోచ్‌గా) ఇదే మొదటిసారి. డీకే 2025 ఐపీఎల్ సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో బ్యాటింగ్ కోచ్ మరియు మెంటర్‌గా చేరి, ఆ జట్టు మొదటి సారి ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అదే పోర్ట్‌ఫోలియోతో లండన్ స్పిరిట్‌తోనూ జతకట్టాడు. లండన్ స్పిరిట్ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బోబాట్ (ఆర్సీబీ డైరెక్టర్ కూడా) డీకేను స్వాగతిస్తూ.. ఈ టీ20 ఫార్మాట్ స్పెషలిస్ట్ లండన్ స్పిరిట్‌లో చేరడం ఆనందకరం. అతని ఆలోచన విధానం ప్రత్యేకం. పొట్టి ఫార్మాట్లో డీకేకు ఉన్న అనుభవం, అతని ఉత్సాహం మా ఆటగాళ్లకు అమూల్యమవుతుందని అన్నారు. లండన్ స్పిరిట్‌తో ఒప్పందం అనంతరం డీకే భావోద్వేగానికి లోనయ్యాడు. లార్డ్స్‌లో ఇంగ్లీష్ సమ్మర్ గడపనుండటం చాలా ఆనందాన్ని కలిగిస్తుంది. ఇదే గ్రౌండ్‌లో నేను భారత్ తరఫున తొలి మ్యాచ్ ఆడాను. చివరి టెస్ట్ కూడా ఇక్కడే ఆడాను. లండన్ స్పిరిట్‌తో కొత్త ప్రయాణం ప్రారంభించడం చాలా ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నాడు. 40 ఏళ్ల దినేశ్ కార్తీక్ భారత్ తరఫున మూడు ఫార్మాట్లలో కలిపి 180 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అలాగే ఐపీఎల్‌లో ప్రారంభ సీజన్ (2008) నుంచి 2024 ఎడిషన్ వరకు ఆడాడు. ఈ మధ్యలో అతను వేర్వేరు ఫ్రాంచైజీల తరఫున 257 మ్యాచ్‌లు ఆడాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.